www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 100 సోమవారం, ఆగస్టు 24, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

**● లండన్‌లో తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**




**హైదరాబాద్, ఆగస్టు 23:** తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆదివారం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ఈ సందర్భంగా వారితో చర్చించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి రాయబారులుగా నిలవాలని కోరారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రవా సాంధ్రులు సహకారాన్ని అందించాలని కోరారు.అన్ని విషయాలపై మాట్లాడుతా కేంద్ర విదేశీ వ్యవహారాల

మిగతా2లో...

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి



**- సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు**
**- బాకీ కార్డు పేరుతో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్, ఆగస్టు 23:** వంద రోజుల్లోనే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా అమలు చేయకుండా ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించ నుంది. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. వచ్చేనెల రెండు నుంచి వారంరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నాయకులు,

మిగతా2లో...



# లిక్కర్ రవాణా కేసు..

**ఎపి మాజీ మంత్రి కారుమూరి అరెస్టు**

**హైదరాబాద్, ఆగస్టు 23:** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. ఇడి అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు.

మిగతా2లో...

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

**కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై నేడు సమీక్ష**

**ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదు : సీజేపీ**




**ముంబయి ఆగస్టు 23:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ... కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి

మిగతా2లో...

# జమిలికి ఎన్డీఏ కసరత్తు!

**● కూటమి అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల్లో అసెంబ్లీలు ముందుగానే రద్దు ● ప్రణాళికలు రచిస్తోన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ● ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ● రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ ● ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో నివేదిక సమర్పించే అవకాశం ● 2029లోనే 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'కు సమాలోచనలు**




# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం : మంత్రి పొన్నం**




# నాసిరకం యూనిఫారాలపై విచారణ జరపాలి

**- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్**



**హైదరాబాద్, ఆగస్టు 23:** నాసిరకం యూనిఫారాల పంపిణీపై విచారణ జరపాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా?అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాసిరకం యూనిఫారాల పంపిణీపై హరీశ్‌రావు ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. ఇదేనా అంతర్జాతీయ ప్రమాణాలు రేవంత్ రెడ్డి?అని అడిగారు. ఒకచోట యూనిఫారాలు అందలేదనీ, అందినచోట కొలతలు సరిగ్గా లేవనీ, కుట్లు ఊడిపోతున్నా యని తెలిపారు. ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయనీ, రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ తెలంగాణ చేనేత కార్మికులపై లేదని తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి కమీషన్ల కోసం

మిగతా2లో...

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..







# దక్షిణాదికి ధరల దడ

**నిత్యం పెరుగుతున్న బియ్యం, పాలు, చక్కెర, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు**

**గత రెండేండ్లలో భారీగా పెరుగుదల**

**సామాన్యుడి జేబుకు భారీ చిల్లు**

సోమవారం, ఆగస్టు 24, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టేలా కార్యాచరణను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలేవీ సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. వెయ్యి రోజులు పూర్తయినా హామీలను సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతి, అరాచకాల పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేసిందో ప్రతి వర్గానికి అర్థమయ్యేలా వివరించేందుకు వచ్చేనెల రెండు నుంచి భారీ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమాలు కేవలం హామీల చుట్టూ కాకుండా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చోటుచేసుకున్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతి నెలా ఇస్తామన్న ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకు పోయిందో ఈ బాకీ కార్డుల ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు సహా అన్ని స్థాయిల నాయకులు పాల్గొనాలని కోరారు. నిరసన కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలని సూచించారు.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామనీ, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలనూ పరిశీలిస్తామనీ, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.

**ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ** ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్టు సీజేపీ తెలిపింది. సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందనీ, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని వివరించింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది.

**'యువతను మోసం చేస్తున్నారా?'** సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్టు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్టు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.

**నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం** సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెప్తోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

# జమిలికి ఎన్డీఏ కసరత్తు!

**న్యూఢిల్లీ:ఆగస్టు 23:** 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)ను 2034 నుంచి అమలు చేయాలన్న ప్రస్తుత ప్రతిపాదనను కాస్త ముందుకు జరిపి 2029కి తీసుకురావడంపై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఇందుకోసం ఎన్డీఏ పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా(యూటీ)ల అసెంబ్లీలను వాటి పూర్తి పదవీకాలం ముగియకముందే రద్దు చేసి, 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటు ఎన్నికలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే పలు రాష్ట్రాల ప్రభుత్వాల పదవీకాలం గణనీయంగా కుదించాల్సి ఉంటుంది.

మరికొన్ని రాష్ట్రాలు మాత్రం లోక్‌సభ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే జమిలి ఎన్నికలను ఆది నుంచీ వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఎన్డీఏ ప్రయత్నాలకు సహకరించే పరిస్థితులు మాత్రం కనబడటం లేవు. దీంతో 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'పై రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జమిలి ఎన్నికలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వివిధ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వర్గాలతో కమిటీ చర్చలు కొనసాగిస్తోంది. ఈ కమిటీ ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది.

**22 రాష్ట్రాలపై దృష్టి** ఎన్డీఏ పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు వచ్చే రెండేండ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. మరో నాలుగు రాష్ట్రాలు ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించుకునే షెడ్యూల్‌లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ పాలనలో ఉంది. మిగిలిన రాష్ట్రాల అసెంబ్లీలను కూడా 2029 నాటికి ఒకే ఎన్నికల చక్రంలోకి తీసుకు రావడమే తాజా ఆలోచనగా తెలుస్తోంది.

# దక్షిణాదికి ధరల దడ

**న్యూఢిల్లీ : ఆగస్టు 23:** నిత్యావసర సరుకుల ధరలు దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా పెరుగుతుండటం సంచలనంగా మారింది. గత రెండేండ్లలో బియ్యం, పాలు, చక్కెర, ధనియాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ఉప్పు ధర మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. వినియోగదారుల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం డాటాను విశ్లేషించి సౌత్ ఫస్ట్ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఈ ధరల ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు నివేదిక చెప్పింది. కేరళలో ప్రతి ఏడాది సరిపోయే డాటా లేకపోవడంతో ఆ రాష్ట్రాన్ని కొన్నింటికే పరిమితం చేస్తున్నట్టు సౌత్‌ఫస్ట్ తెలిపింది.

**సన్‌ఫ్లవర్ నూనె ధరల్లో భారీ పెరుగుదల..** సన్‌ఫ్లవర్ నూనె ధరలు అంచనాలకు మించి పెరిగిపోయాయి. 2024 నుంచి 2026 వరకు పరిశీలిస్తే ఒక్కో రాష్ట్రంలో తేడా గణనీయంగా పెరిగింది. తెలంగాణలో కిలో నూనె రూ.110 నుంచి రూ.192కి, కర్ణాటకలో రూ.114.38 నుంచి రూ.192.25కి, తమిళనాడులో రూ.115.71 నుంచి రూ.19 3.58కి, ఏపీలో రూ.115.50 నుంచి రూ.18 8.67కి పెరిగింది.

**చేదెక్కిన చక్కెర..** సౌత్‌ఫస్ట్ నివేదిక ప్రకారం చక్కెర ధరల్లోనూ గణనీయంగా పెరుగుదల కనిపించింది. కర్ణాటకలో కిలో చక్కెర రూ.43 నుంచి రూ.53.34కి, తమిళనాడులో రూ.44.28 నుంచి రూ.53.58కి, ఏపీలో రూ.43.50 నుంచి రూ.49కి, తెలంగాణలో రూ.40.50 నుంచి రూ.45కి పెరిగింది.




**అన్ని రాష్ట్రాల్లో పెరిగిన పాల ధరలు..** పాల ధరలు నాలుగు రాష్ట్రాల్లోనూ గణనీయంగా పెరిగాయి. లీటరు పాల ధర కర్ణాటకలో రూ.43.50 నుంచి రూ.51.97కి, తెలంగాణలో రూ.57.20 నుంచి రూ.67.64, ఏపీలో రూ.56 నుంచి రూ.60.52కి, తమిళనాడు రూ.41.67 నుంచి రూ.44.53కి పెరిగింది.

**బియ్యం ధరల్లో భారీ మార్పులు** బియ్యం ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. తెలంగాణలో కిలో బియ్యం ధర రూ.41.80 నుంచి రూ.57.64కి పెరిగింది. కర్ణాటకలో రూ.48.25 నుంచి రూ.61.72కి, తమిళనాడులో రూ.48.44 నుంచి రూ.60.25కి, ఏపీలో రూ.51 నుంచి రూ.55.44కి పెరిగింది.

**పెరిగినవి ఎక్కువ.. తగ్గినవి తక్కువ** 2024 నుంచి 2026 వరకు కందిపప్పు, ఎర్ర మిరపకాయలు, పసుపు రేట్లు కొద్ది మేర తగ్గాయి. ఉప్పు మాత్రం రాష్ట్రాన్ని బట్టి పెరగడం, తగ్గడం జరిగింది. పంటల ఉత్పత్తి, సాగు విస్తీర్ణం, నిల్వలు, సేకరణ, దేశీయ, అంతర్జాతీయ ధరలు ఈ నాలుగు రాష్ట్రాల్లో వంటింటి సరుకుల ధరలపై ప్రభా వం చూపించాయని సౌత్‌ఫస్ట్ వెల్లడించింది.

**తెలంగాణలో పెరుగుతున్న ఉల్లి ధరలు.. మహారాష్ట్ర నుంచి తగ్గిన సరఫరా** తెలంగాణలో ఉల్లి ధరలు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయి. మొన్నటి వరకు రూ.20– రూ.30 ఉన్న కిలో ఉల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతుండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. నగరంలోని మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటాల్ గతంలో రూ.2,500– రూ. 3,000 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.4,500–రూ.5,000కు చేరింది. మహారాష్ట్ర , కర్నూల్, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకు ఉల్లి సరఫరా తగ్గిందని వ్యాపారులు పేర్కొన్నారు. దీంతో పాటు ఖరీఫ్‌లో ఎల్ నినో ప్రభావం, వర్షాకాలంలో పంట సాగు ఆలస్యం కావడం వల్ల అన్ని ప్రాంతాల్లో దిగుబడి తగ్గింది. దీంతో మార్కెట్‌కు సరుకు రాక తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగి ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ఉల్లి ధరలు పెరుగుతుండటంపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరమైన ఉల్లిని కిలోకు రూ.60, రూ.70 చెల్లించి కొనుగోలు చేయడం భారంగా మారిందని వాపోతున్నారు. ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్లు, రెస్టారెంట్లపై కూడా ప్రభావం పడుతున్నది. వంటల తయారీలో ఉల్లి వినియోగం ఎక్కువగా ఉండటంతో.. రెస్టారెంట్లలో ఉల్లిపాయకు ప్రత్యేక ధరలు వసూలు చేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ ఆయనను అమెరికా వెళ్లకుండా అడ్డుకుందని, రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనికి సంబంధించిన అన్ని విషయాలనూ ఆయన హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతానని తెలిపారు.ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో ఆయనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, పార్టీ నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం లండన్‌లో తన సమావేశాలు ముగిశాయని వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో అద్భుతమైన మద్దతు లభించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి బోస్టన్ వెళ్లాల్సి ఉందనీ, అయితే కేంద్రం నిరాకరించడంతో తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతున్నట్టు వివరించారు.

# లిక్కర్ రవాణా కేసు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు.

అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమార్, ఎపి బేవరేజెస్ మాజీ ఎంపి వాసుదేవ రెడ్డి, రాజ్‌కెసి రెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఇడి అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**హైదరాబాద్, ఆగస్టు 23:** ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామనీ, వారు తమ సమ్మెను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీజిల్,పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్మెంట్ చేసుకోవడా నికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదనీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ఆటో చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.ఆ కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని భరోసానిచ్చారు. ఇప్పటికే క్యాబినెట్‌లో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చే రెట్రోఫిట్మెంట్‌కు రూ.1.50 సహాయం అందించాలని నిర్ణయం జరిగిందని వివరించారు. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని హామీనిచ్చారు.హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీనిచ్చారు.

# నాసిరకం యూనిఫారాలపై విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

బడా కార్పొరేట్ల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారని విమర్శించారు. "మఫత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు" అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా?అని ప్రశ్నించారు. చేనేత కార్మికుల ఉపాధికి గండి విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అని తెలిపారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..

**హైదరాబాద్: ఆగస్టు 23:**వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనికి అనుబంధంగా సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఎత్తుకు వెళ్లేకొద్దీ ఇది నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. అలాగే రుతుపవన ద్రోణి కూడా వాయవ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగింది.ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వీటితో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో రాగల 48 గంటల పాటు ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. రాబోయే వారంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కొనసాగుతాయని, ఆగస్టు 24, 25 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లోనూ, ఆగస్టు 26 నుంచి 29 వరకు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ఖర్గే చెంతకు కొండా పంచాయతీ

- సిఎం రేవంత్‌రెడ్డిపై సురేఖ కుమార్తె వ్యాఖ్యలను తప్పుపట్టిన ఖర్గే

**ఈ విషయంలో తాను ఏమీ చేయలేనని చెప్పినట్లు సమాచారం**



**హైదరాబాద్, ఆగస్టు 23:**రాష్ట్రంలో కొండా కుటుంబానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మధ్య నడుస్తున్న రాజకీయ వివాదంలో భాగంగా ఆదివారం మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో ఆదివారం బెంగుళూరులో భేటీ అయ్యారు. తాజా పరిణామాలపై ఆమె మల్లికార్జున ఖర్గేకు వివరణ ఇచ్చారు. దాదాపు అరగంటకుపైగా సాగిన సమావేశంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యల వివాదంపై ఖర్గెకు వివరించారు. సిఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే తప్పుపట్టినట్లు తెలిసింది.సమాచారం. తనకు ఇచ్చిన నోటీసుకు వివరణ ఇచ్చినప్పటికీ అందరూ తనను ఏకాకిని చేసి దాడిచేస్తున్నట్లు మంత్రి వాపోయినట్లు తెలిసింది. కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని సురేఖ చెప్పినప్పటికీ, కమిటీ దానితో ఏకీభవించలేదని వివరణ ఇచ్చినట్ల సమాచారం. అయితే, ఈ వ్యవహారం తన వద్దకు రాలేదని, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్యల తర్వాత చూద్దామని కొండా సురేఖకు మల్లికార్జున ఖర్గే చెప్పినట్లు తెలిసింది.

# కేటీపీపీ ముందు బస్సులను ఆపండి



**చెల్పూర్ ప్రతినిధి ఆగస్ట్ 22 (పీపుల్స్ న్యూస్)**
భూపాలపల్లి డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన AITUC, H-64 రీజినల్ కమిటీ పరకాల నుండి వయా భూపాలపల్లి వెళ్తున్న TGSRTC బస్సులను కొందరు డ్రైవర్ లు కేటీపీపీ ముందు ఆపట్లేదని, తద్వారా కేటీపీపీ లో పనిచేస్తున్న కార్మికులు మరియు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని AITUC, ఎ-64 కేటీపీపీ రీజినల్ కమిటీ అధ్యక్షులు కోల శ్యామ్ అద్వర్యం లో భూపాలపల్లి డిపో మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. డ్యూటీ లు ముగించుకొని భూపాలపల్లి వెళ్తున్న కార్మికులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించవలసి వస్తుందని దీనివలన అదనపు ప్రయాణ ఖర్చు అవుతుందని మరియు రాత్రి షిఫ్ట్ ముగించుకొని వెళ్తున్న కార్మికుల భద్రత ను పరిగణన లోనికి తీసుకొని బస్సులను కేటీపీపీ ముందు ఆపేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిపో మేనేజర్ ను కోరడం జరిగింది.
ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి కేటీపీపీ ముందు బస్సు లను ఆగేలా ఆదేశాలు ఇస్తానని, ఎవరైనా బస్సులను ఆపకపోతే తనకు ఫిర్యాదు చేయాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కేటీపీపీ రీజినల్ కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, రీజినల్ నాయకులు పెరుక రాజేష్, బండారి నగేష్, శ్రీరాములు వెంకటమ్మ, హామీజా, విజయ పాల్గొన్నారు

# పుల్ల రవీందర్‌కు టీఆర్పీ పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫోన్ లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితీ తెలుసుకొని దర్యాంగ ఉండాలని ప్రతి రోజు నీ అంశాన్ని తెలుసుకున్నా
- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
చిట్యాల మండలంలో ఇటీవల జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై జరిగిన దాడిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొదటి నుంచే తీవ్రంగా ఖండిస్తూ, పుల్ల రవీందర్‌కు అండగా నిలుస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తోందని టీఆర్పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. ఆదివారం పుల్ల రవీందర్ నివాసానికి రవి పటేల్‌తో పాటు టీఆర్పీ జిల్లా నాయకులు వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం టీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో ఫోన్‌లో పుల్ల రవీందర్‌ను మాట్లాడించారు. ఈ సందర్భంగా మల్లన్న పుల్ల రవీందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, పుల్ల రవీందర్ విషయంలో తాను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేస్తున్నానని, ఆయనకు టీఆర్పీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఏ బహుజన బిడ్డపై దాడి జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రవి పటేల్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని, బాధితులకు అండగా నిలిచి న్యాయం కోసం పోరాడుతుందని అన్నారు. పుల్ల రవీందర్‌పై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాద మల్లన్న ముదిరాజ్, అబ్బేంగుల రాజయ్య, ముకిరాల సుధాకర్ రావు, ఇనుగోల పరిణయ రాజ్, మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్, పైడిపాల కుమార్ తదితర జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..
### -ఘనంగా ఖైతలపూర్ చిత్తరమ్మ బోనాలు..



**కూకట్ పల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
స్థానిక నియోజకవర్గం ఖైతాలపూర్ నందు చిత్తారమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.
చిత్తారమ్మ తల్లి ఆలయం నందు ఖైతాలపూర్ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చిత్తరమ్మ కృప, దీవెనలు ప్రజాలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, పిల్లి శ్రీశైలం యాదవ్, శారద, లక్ష్మణ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే తమ బాధ్యత..

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడడమే తమ బాధ్యత అని శేరిలింగంపల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, ప్రజలతో దశాబ్దాల అనుబంధం ఉందని, ఈ బలాన్ని ఎన్నికల విజయంగా మార్చాలంటే బలమైన సంస్థాగత వ్యవస్థ, చురుకైన కార్యకర్తలు, ప్రతి బూత్‌లో సమర్థవంతమైన నాయకత్వం అవసరం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మదీనాగూడ డివిజన్ పరిధిలోని, హుడా కాలనీ ఎంఎస్పీ కన్వెన్షన్ నందు జరిగిన డిసిసి ఎన్నిక ప్రక్రియ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో



ముఖ్యాతిథిగా ఎఐసిసి నియమించిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక అబ్జర్వర్ సివి మోహన్ ,సత్తుపల్లి శాసనసభ్యులు రాధమయి చైర్మన్లు రామ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఫారెస్ట్ ట్రైనీ అధికారులు







**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23( పీపుల్స్ న్యూస్)**
ప్రముఖ పర్యాటక క్షేత్రం రామప్ప దేవాలయాన్ని ఫారెస్ట్ ట్రైనీ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు రామప్ప ఆలయ శిల్పకళ, నిర్మాణ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతలను ఆసక్తిగా పరిశీలించారు. టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ఫారెస్ట్ ట్రైనీ అధికారులకు రామప్ప దేవాలయ చరిత్ర, కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలి, ఆలయంలోని అద్భుతమైన శిల్పాలు, వాటి ప్రత్యేకతలను వివరించారు. ఆలయ చరిత్రకు సంబంధించిన పలు విశేషాలను తెలియజేస్తూ సందర్శకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ ట్రైనీ అధికారుల వెంట టూరిస్ట్ పోలీస్ సిబ్బంది భద్రు, దశరత్, అరుణ్ కుమార్ పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. రామప్ప దేవాలయానికి వచ్చే పర్యాటకులకు చారిత్రక విశేషాలను వివరించడంలో టూరిజం గైడ్ల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన యూకే దేశస్తులు









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను ఆదివారం యూకే( ఇంగ్లండ్) కు చెందిన హోవార్డ్, రేక్ చోంగ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ వండర్ ఫుల్ టెంపుల్ రామప్ప అని కోనియాడారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట, టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు


# ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగుల జంగ్ సైరన్

**చలో హైదరాబాద్ కు తరలిన ములుగు జిల్లా సిపిఎస్ ఉద్యోగులు**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23(పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సి పి ఎస్ ఈ యూ) ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన జన జాగరణ యాత్ర బహిరంగ సభ కార్యక్రమానికి ములుగు జిల్లా కేంద్రం నుండి సుమారు 500 మంది ఉద్యోగులు హైదరాబాద్ కు బయలుదేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ( టి ఎస్ సి పి ఎస్ ఈ యూ) ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ ప్రధాన కార్యదర్శి మంకిడి రవి రాష్ట్ర కార్యదర్శి గుల్ల గట్టు సంజీవ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 4 బస్సులు 12 కార్లలో బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జన జాగరణ యాత్ర బహిరంగ సభ తో ప్రభుత్వం దిగివచ్చి సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ ని పునరుద్ధరింప చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు కంచు ప్రభాకర్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగ నరేందర్ కుమార్,, ఆర్ యూ పి పి టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మహి పవన్, కార్యదర్శి నరేష్, వాజేడు మండల అధ్యక్షులు స్వరూప్ సింగ్, మంగపేట మండల అధ్యక్షులు సనప శ్రీధర్, నాయకులు మాలోతు రాజు, సోలం వెంకటేశ్వర్లు, కాక సమ్మయ్య, బిక్ష పతి, మక్బుల్ పాషా , ఫార్మసీ ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధబోయిన వెంకట్, స్వామి, వనజ , మహేష్, వైనాల స్వామి, మరియు వివిధ మండలాల ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్











**సనత్ నగర్ : ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
శ్రావణ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం రాంగోపాల్‌పేట, బన్సీలాల్‌పేట డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని పలు ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాంగోపాల్‌పేట డివిజన్‌లో పలు ఆలయాల్లో పూజలు**
రాంగోపాల్‌పేట డివిజన్‌లోని నల్లగుట్ట, ఎఫ్ లైన్, సీ లైన్, కాచిబౌలి, వెంకల్‌రావునగర్ ప్రాంతాల్లోని జూలమ్మ టెంపుల్, కొండపోచమ్మ, కనకదుర్గమ్మ, గాలి మైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ, బాల త్రిపుర సుందరి, ముత్యాలమ్మ, భ్రమరాంబిక దేవాలయాలను తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయాల నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు కిషోర్, నరేందర్ రావు, ఆంజనేయులు, సతీష్, కొండాపురం మహేష్ యాదవ్, అరుణ్ భట్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**బన్సీలాల్‌పేట డివిజన్‌లో భక్తిశ్రద్ధలతో పూజలు**
బోనాల పండుగ సందర్భంగా బన్సీలాల్‌పేట డివిజన్‌లోని సీసీ నగర్, క్లాస్ డీ, బీజేఆర్ నగర్, జయప్రకాష్ నగర్, న్యూ బోయగూడ, జయనగర్, ఐడీహెచ్ కాలనీ ప్రాంతాల్లోని నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ, గాలి పోచమ్మ, లక్ష్మీ ఉప్పలమ్మ, గండెమ్మ, బాయి మైసమ్మ, అడివి మైసమ్మ, ఖాళీమాత, తుల్జా భవాని, ఏడుపాయల కనకదుర్గమ్మ, దండు మారమ్మ తదితర ఆలయాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు.ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పద్మారావునగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, ఏసూరి మహేష్, రమణ, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, కుమార్ యాదవ్, లంక రాజు, కొత్తూరు వెంకట్, ఫహీం, అబ్బాస్, వినోద్, రంజిత్, ఎర్ర విజయ్, నాగభూషణం, గజ్జెల శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, దేశపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.బోనాల ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పలు ఆలయాలను సందర్శించడంతో ఆయా ప్రాంతాల్లో భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్.. 261 మందిపై కేసులు

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 261 మందిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ ఏడీసీపీ అడ్మిన్ జి. నరేందర్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. పట్టుబడిన వారిలో 215 మంది ద్విచక్ర వాహనదారులు, 5 మంది ఆటో డ్రైవర్లు, 38 మంది కార్ల డ్రైవర్లు, 3 మంది హెవీ వాహనదారులు ఉన్నారు.




**550 ఎంజీ వరకు ఆల్కహాల్**
బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (దీూజ) ఆధారంగా పరిశీలించగా.. 220 మందిలో 36 నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్, 28 మందిలో 201 నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్, 13 మందిలో 301 నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ వరకు ఆల్కహాల్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన ప్రక్రియలో భాగంగా కోర్టు ఎదుట హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు.

**మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు**
మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమే కాకుండా తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**గత వారం 232 కేసుల పరిష్కారం**
ఇదిలా ఉండగా, 17.08.2026 నుంచి 22.08.2026 వరకు కోర్టులు మొత్తం 232 డ్రంక్ డ్రైవింగ్ కేసులను పరిష్కరించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో 6 మందికి జరిమానాతో పాటు సోషల్ సర్వీస్, 226 మందికి జరిమానా విధించినట్లు వెల్లడించారు.మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# కొనుగోలు చేయాలంటే దడ, తినాలంటే గడబిడ - కల్తీ మహమ్మారితో బెంబేలెత్తిపోతున్న సామాన్యుడు




**సికింద్రాబాద్,** టీ పౌడర్‌లో కొబ్బరిపీచు, రంపపు పొట్టు, మసాలా దినుసుల్లో వస్త్రాలకు వాడే రంగులు, నెయ్యిలో మిల్క్?క్రీం, గంజి, బొంబాయి రవ్వ, పాల ఉత్పత్తుల్లో ప్రమాదకరమైన రసాయనాలు, ఇవీ ఇటీవల హెచ్?ఫాస్ట్? తనిఖీల్లో బయటపడిన రహస్యాలు. టన్నుల కొద్దీ నిల్వ ఉంచిన మాసం, నాసిరకమైన మసాలా దినుసులు, రసాయనాలతో తయారైన పన్నీర్, ఐస్‌క్రీమ్ స్వాధీనం చేసుకున్నారు.ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నిషేధిత పదార్థాలు వీటిలో వాడుతున్నట్టు ల్యాబ్ టెస్టుల్లో బయటపడుతున్నాయి. ఇటీవల సీజ్? చేసిన 36 వేల కేజీల కల్తీనెయ్యిలో పాలు, వెన్న ఉన్న ఆనవాళ్లే కనిపించపోవడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. కల్తీపై రోజూ సుమారు హెచ్-ఫాస్ట్‌కు హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 30కి పైగా ఫిర్యాదులు వస్తున్నాయని టాస్క్‌ఫోర్స్/హెచ్‌ఫాస్ట్ డీసీపీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు. కల్తీ పదార్థాలపై ఫిర్యాదులకు డయల్ 112, హెచ్-ఫాస్ట్ 87126 61212 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.డబ్బు కోసం ఇంత బరితెగింపా : ఏటా పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినంత పాలు, పెరుగు, నెయ్యి తదితర పాల ఉత్పత్తులు సరిపోవడం లేదు. డిమాండ్?కు అనుగుణంగా నిత్యావసర వస్తువులు అందుబాటులో లేకపోవడంతో, కొందరు వ్యాపారులు దీన్నే అవకాశంగా చేసుకుని సోంపు నుంచి పాల వరకు, అల్లం వెల్లుల్లి పేస్ట్? నుంచి నిత్యావసర వస్తువుల వరకు కల్తీ చేస్తున్నారు. కిచెన్?లోనూ, హోటల్స్?లో ఉపయోగించే మసాలా దినుసుల్లో 60 శాతానికి పైగా కల్తీవేనంటూ తాజాగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఆహార ప్రియులు బారులు తీరే కొన్ని హోటళ్లలో ఎలుకలు, బొద్దింకలు, బల్లులు, వంటగదుల్లో కనిపించాయని ఒక ఇన్‌స్పెక్టర్ వివరించారు. మరుగుదొడ్ల పక్కనే వంట గదులు ఏర్పాటు చేశారని, కొన్ని హోటళ్లలో 1-2 నెలలపాటు నిల్వ ఉంచిన చికెన్, మటన్?తో బిర్యానీ తయారు చేస్తున్నారని పోలీసు అధికారి ఆందోళన వెలిబుచ్చారు. కొంతమంది వ్యాపారులు నాసిరకమైన, కల్తీ వస్తువులను అమ్మి 50 శాతం నుంచి 150% లాభాలు ఆర్జిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు హెచ్-ఫాస్ట్ విభాగం నగరవ్యాప్తంగా 230 టన్నులకు పైగా కల్తీ సరుకులను స్వాధీనం చేసుకుఏది కొనాలన్నా వణికిపోతున్న ప్రజలు : భాగ్యనగరంలో మార్కెట్‌ను ముంచెత్తుతున్న కల్తీ మహమ్మారి సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. ఏది కొనాలన్నా, ఆహారంలో తీసుకోవాలన్నా ప్రజలు వణికిపోతున్నారు. క్వాలిటీ లేని సరుకులు, నాసిరకం ఉత్పత్తులు పోపులడబ్బాకు పాకిన ప్రమాదం అందరినీ కలవరపాటుకు గురిచేస్తోంది. ఇటీవల వాంతులు, విరోచనాలు తదితర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని, కారణాలు విశ్లేషిస్తే బయటి చిరుతిండ్లే కారణమని గుర్తించినట్లు నగరానికి చెందిన ఓ డాక్టర్ వివరించారు. అకస్మాత్తుగా కడుపునొప్పితో హాస్పిటల్?కు వచ్చిన ఒక వ్యక్తిని ప్రశ్నిస్తే బయట పానీపూరీ తిన్న తర్వాతే అనారోగ్య సమస్య ఎదురైందని చెప్పాడని, దాన్నుంచి బయటపడేందుకు వారం రోజుల పాటు హాస్పిటల్?లో ఉండాల్సి వచ్చిందని డాక్టర్ తన అనుభవాన్ని పంచుకున్నారు. ఏ సందర్భమైనా పార్టీ(దావత్) అంటూ హోటళ్లకు వెళ్లే మిత్రబృందాలు వెనుకడుగు వేస్తున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు.న్నారు. వీటిలో ఎక్కువ శాతం పాల ఉత్పత్తులే కావడం విశేషం. నగరంలోని కల్తీ మాఫియాతో సంబంధాలున్న అంతరాష్ట్ర గ్యాంగ్?ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఏది కొనాలన్నా వణికిపోతున్న ప్రజలు : భాగ్యనగరంలో మార్కెట్‌ను ముంచెత్తుతున్న కల్తీ మహమ్మారి సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. ఏది కొనాలన్నా, ఆహారంలో తీసుకోవాలన్నా ప్రజలు వణికిపోతున్నారు. క్వాలిటీ లేని సరుకులు, నాసిరకం ఉత్పత్తులు పోపులడబ్బాకు పాకిన ప్రమాదం అందరినీ కలవరపాటుకు గురిచేస్తోంది. ఇటీవల వాంతులు, విరోచనాలు తదితర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని, కారణాలు విశ్లేషిస్తే బయటి చిరుతిండ్లే కారణమని గుర్తించినట్లు నగరానికి చెందిన ఓ డాక్టర్ వివరించారు. అకస్మాత్తుగా కడుపునొప్పితో హాస్పిటల్?కు వచ్చిన ఒక వ్యక్తిని ప్రశ్నిస్తే బయట పానీపూరీ తిన్న తర్వాతే అనారోగ్య సమస్య ఎదురైందని చెప్పాడని, దాన్నుంచి బయటపడేందుకు వారం రోజుల పాటు హాస్పిటల్?లో ఉండాల్సి వచ్చిందని డాక్టర్ తన అనుభవాన్ని పంచుకున్నారు. ఏ సందర్భమైనా పార్టీ(దావత్) అంటూ హోటళ్లకు వెళ్లే మిత్రబృందాలు వెనుకడుగు వేస్తున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు.

# 50 గజాల్లో ఏడంతస్థుల నిర్మాణం..

- కుప్పకూలిన అక్రమ భవనం
- అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు కార్మికులు
- పక్కన భవన వాసులకు గాయాలు
- చికిత్స పొందుతున్న మరికొందరు..
- అనుమతులపై స్థానికుల ఆగ్రహం




**శేరిలింగంపల్లి : ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)శేరిలింగంపల్లి నియోజకవర్గం,**మాదాపూర్‌లోని అంజయ్య నగర్‌లో నాలా పక్కనే కేవలం 50 గజాల స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఏడు అంతస్తుల భవనం శుక్రవారం అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ భవనం పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం కూడా తీవ్రంగా దెబ్బతిన్నది.ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పలువురికి గాయాలు కాగా, ఇద్దరు కార్మికులు చనిపోయారు. మరికొందరు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం ప్రకారం, అంజయ్య నగర్‌లో నాలా సమీపంలో ఉన్న 50 గజాల స్థలంలో యజమానులు అక్రమంగా ఏడు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు.తగిన అనుమతులు లేకుండా,నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణం కొనసాగుతున్న సమయంలోనే భవనం అకస్మాత్తుగా కూలిపోయింది.కూలిన భవనం పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం కూడా నష్టపోయింది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు,అధికారులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై స్థానికులు మున్సిపల్ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. “నాలా పక్కనే 50 గజాల స్థలంలో ఏడు అంతస్తుల భవనం నిర్మించేందుకు అనుమతులు ఎలా ఇచ్చారు?” అంటూ ప్రభుత్వం, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, హైడ్రా కమిషనర్ రంగనాథ్,మున్సిపల్ అధికారులు విచారణ ప్రారంభించారు. అక్రమ నిర్మాణం, అనుమతులు లేకపోవడం తదితర అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు.గాయపడిన వారి పరిస్థితి స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## చేగుంట నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల్లోగ్రామ సర్పంచ్




**చేగుంట ఆగస్టు 23**
చేగుంటమండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంద్రు గు స్రవంతి సతీష్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తలారి లింగం, మాల సంక్షేమ సంఘం సభ్యులు కర్నే రాములు, సిరిగోజి రమేష్, కర్నే నర్సింలు, సిరిగోజి రవి, సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, కొండ ప్రసాద్, కర్నే బాబు, కొండి స్వామి, సిరిగోజి చిన్న నర్సింలు, సిరిగోజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి - ఉప సర్పంచ్ రేఖా మధు

**చేగుంట నార్సింగ్ ఆగస్టు 23**



నార్సింగ్ మండలం వల్లూర్ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు ఈ నెల 25-08-2026 న మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ రేఖా మధు తెలిపారు. పక్షవాతం, కాలు, చెయ్యి, కళ్లు కనిపించని దివ్యాంగులు మీ-సేవలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సదరం క్యాంప్ కు హాజరు కావాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తాను, సెక్రటరీ, పాలకవర్గ సభ్యులు అందుబాటులో ఉంటామని ఆమె పేర్కొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ ముఖ్యుల సమావేశం

- సికింద్రాబాద్ బోయిగూడా ముదిరాజ్ భవన్ లో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆత్మీయ సమ్మేళనం
- హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ మరియు కో కన్వీనర్ గా గద్దమీద శ్రీశైలం ముదిరాజ్



**సికింద్రాబాద్,ఆగస్టు.23**
తెలంగాణ ముదిరాజు జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం, బోయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకోవడం కొరకు ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలుగా ఉన్నటువంటి 10 జిల్లాల కన్వీనర్లను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి జిల్లా కన్వీనర్లు గా ఉన్నటువంటి వారు ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లా కొత్త జిల్లాలుగా ఏర్పడినాయో ఆ జిల్లాలకు అధ్యక్షుల నియామకం జరిగే క్రమంలో వారి బాధ్యతను నిర్వహించడానికి ప్రస్తుతం కన్వీనర్లను నియమించడం జరిగింది.హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్, కో కన్వీనర్ గా గద్దమీద శ్రీశైలం ముదిరాజ్ ని నియమించారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ కన్వీనర్ గా జి .నర్సింలు ముదిరాజ్,నారాయణపేట జిల్లా కన్వీనర్ గా నవీన్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా పరమేశ్వర ముదిరాజ్, కో కన్వీనర్ గా బరిగే నర్సింలు ముదిరాజ్,నిర్మల్ జిల్లా కన్వీనర్ గా హనుమాన్లు ముదిరాజ్,సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఏ. రాంబాబు మరియు కో కన్వీనర్ గా గోవర్ధన్ ముదిరాజ్,మెదక్ జిల్లా కన్వీనర్ గా వెంకటేశం ముదిరాజ్,కరీంనగర్ జిల్లా నేదురు సమ్మయ్య ముదిరాజ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల్ సుమన్ ముదిరాజ్,నల్గొండ జిల్లా కన్వీనర్ గా సైదులు ముదిరాజ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాల నుండి వచ్చినటువంటి ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం -- చంద్రుగొండ పర్యటనలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ















**అశ్వారావుపేట : ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ మండల పరిధిలోని గుర్రాయిగూడెం, రావికంపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు.గుర్రాయిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తికావడంతో నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం రావికంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించిన గ్రామదేవతల బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన పాయం మాధవి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**అనారోగ్యంతో ఉన్నవారికి పరామర్శ**
పర్యటనలో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామిశెట్టి నరసింహస్వామిని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షేక్ అమీర్‌ను కూడా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.

**మృతురాలి కుటుంబానికి సానుభూతి**
ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ సేవాదళ్ అధ్యక్షుడు రేఖం నరేష్ మాతృమూర్తి దివంగత రేఖం కాంతమ్మ మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేధింపుల కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
సోషల్ మీడియా వేదికగా మహిళా రాజకీయ నాయకురాలిని లక్ష్యంగా చేసుకుని అసభ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రధాన నిందితుడిని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. క్రైమ్ నంబర్ 1863/2025లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మహిళా రాజకీయ నాయకురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 2025లో 'పూరా లోకల్' అనే ఇన్‌స్టాగ్రామ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసిన బాధితురాలి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, దాని కింద నిందితుడు నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అత్యంత అభ్యంతరకరమైన, దూషణాత్మక వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ప్రతిష్టకు భంగం కలిగించే ఉద్దేశంతోనే నిందితుడు ఈ చర్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ ఖాతా వెనుక దాక్కుని చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవచ్చని భావించినప్పటికీ, సైబర్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు.

**కేసు నమోదు.. నిందితుడి అరెస్ట్**
ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 1863/2025 కింద ఐటీ చట్టంలోని 66(ఇ), 67 సెక్షన్లతో పాటు బీఎన్ఎస్‌లోని 79, 238 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు కాచిగూడకు చెందిన సుమారు 30 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ప్రధాన నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.



**నకిలీ ఖాతాతో వేధింపులు**
బాధితురాలిని ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని నిందితుడు నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సృష్టించినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఖాతా ద్వారా బహిరంగ వేదికపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ బాధితురాలి గౌరవం, ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.

**పోలీసు బృందానికి అభినందనలు**
సైబర్ క్రైమ్ ఏసీపీ ఆర్.జి. శివ మారుతి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కె. సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఎ. శ్రీకాంత్, హెచ్‌సీ కె. వెంకటరమణ (8789), పీసీ చ. రాజేష్ కుమార్ (7717), పీసీ జి. భూపేష్ నాయుడు (13614)లతో కూడిన బృందం కేసును ఛేదించింది.

**ప్రజలకు సైబర్ క్రైమ్ పోలీసుల సూచనలు**
సోషల్ మీడియాలో వేధింపులకు గురైన వారు వెంటనే అభ్యంతరకర కంటెంట్‌ను డిలీట్ చేయకుండా, ప్రొఫైల్ లింక్, కామెంట్లు, తేదీ, సమయంతో కూడిన స్క్రీన్‌షాట్లను భద్రపరచుకోవాలని పోలీసులు సూచించారు. సంబంధిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రిపోర్ట్ చేయడంతో పాటు అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.తెలియని లేదా అనుమానాస్పద నకిలీ ఖాతాల నుంచి వచ్చే ఫ్రెండ్, ఫాలో రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, వ్యక్తిగత ప్రైవసీ సెట్టింగ్‌లను పటిష్టంగా ఉంచుకోవాలని సూచించారు. నిర్ధారణ లేని వార్తలు, రెచ్చగొట్టే కంటెంట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయడం లేదా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ద్వారా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని హెచ్చరించారు.నకిలీ పేర్లు, ఖాతాల వెనుక దాక్కున్నా సైబర్ నేరస్తులను సాంకేతిక ఆధారాలతో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.సైబర్ నేరాల బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చు. అలాగే చీఫ్‌‌‌ఆఫ్‌‌‌ జంఎవటీ జఱఅవ‌ =జ‌బ‌ుశీ‌కీ‌అ‌రఙ‌ా‌శీ‌ఖ‌ుశీ‌ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## EHS ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రైవేట్ ఆసుపత్రుల్లో జిల్లా వైద్యాధికారి తనిఖీలు



**మేడ్చల్--మల్కాజిగిరి:ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS) ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బీబీఆర్ హాస్పిటల్, బాలానగర్; రష్ హాస్పిటల్, సుచిత్ర; అంకురా హాస్పిటల్, కొంపల్లి; సురక్ష చైల్డ్ & హెల్త్ హాస్పిటల్, కొంపల్లి; పరిమితి చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్, కొంపల్లి ఆసుపత్రులను డా. కె. ఆనంద్ సందర్శించారు.ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ ఎన్‌రోల్‌మెంట్ వివరాలు, అందిస్తున్న వైద్య సేవలు, టారిఫ్‌కు సంబంధించిన రికార్డులు, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈహెచ్ఎస్ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా సంబంధిత నిబంధనలను పాటించాలని ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.ఈహెచ్ఎస్ సేవల అమలులో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందించాలని డా. కె. ఆనంద్ ఆసుపత్రుల యాజమాన్యాలను కోరారు.



# యువతలో అసమ్మతి ఉప్పొంగితే ఆపడం ఎవరి తరము కాదు.

**- అవును నిజమని ఇటీవల సంఘటనలు రుజువు చేస్తున్నాయి.లి హక్కులకై కల బడుతూ బాధ్యతలకు నిలబడితే విజయమే**

**--- వడ్డేపల్లి మల్లేశం 9014206412**

హక్కులకై కల బడి బాధ్యతలకు నిలబడాలి అనే పోరాట స్ఫూర్తిని మానవీయ ఆలోచనను విస్తృతం చేసే కార్మిక వర్గ దృక్పథానికి సంబంధించిన నినాదం ప్రపంచవ్యాప్తంగా ఏ నాడో ఉద్భవించింది. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదం ఆ స్ఫూర్తి నుండి వెలుగు చూసినదే. అంటే"" మానవాళికి హక్కులు ఉన్నాయని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, ఆ హక్కులను ప్రభుత్వం నుండి చట్టబద్ధంగా పొందాలని, అదే సందర్భంలో మన బాధ్యతలను కూడా సామాజిక స్పృహతో నిర్వహించాలని అర్థాన్ని ఈ నినాదం ఇస్తుంది. స్వార్థ ప్రయోజనం మాత్రమే కాదు బాధ్యతలను కూడా గుర్తింపచేసే ఈ సూక్తి నినాదం సర్వత్ర అమలు కాకపోవడం, పౌర సమాజం కూడా ఆచరణకు వచ్చేసరికి నిర్లక్ష్యం వహించడం, ఇదే అదనగా భావిస్తున్నటువంటి పాలకవర్గాలు ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకునే క్రమంలో ఉచితాలు తాయిలాలు వాగ్దానాలను సృష్టించి ప్రజలను మరింత బలహీనులను చేసిన కారణంగానే విద్యా వైద్యం ఉపాధి వంటి ప్రధానమైన ప్రజల డిమాండ్లు కనుమరుగైనాయి. " ప్రస్తుతం అన్ని రకాల హామీలు వాగ్దానాలను ప్రజలు వదలి భూమి ఉపాధి విద్య వైద్యం సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధానంగా డిమాండ్ చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉంది. సుమారు 8 దశాబ్దాలుగా భారతదేశంలో చట్టసభల్లో ప్రజల సమస్యలను ప్రతిపక్షాలు ప్రస్తావించడం పాలక పక్షాలు మొక్కుబడి చట్టాలతో కాలయాపన చేయడం హామీలు వాగ్దానాలతో దశాబ్దాలు గడిచిపోయిన కారణంగా ఇప్పటికీ ప్రధానమైన డిమాండ్లు ఏవి పరిష్కరించబడలేదు. భూమిలేని నిరుపేదలు కోట్లాదిమంది ఉపాధి ఉద్యోగాలు లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటిస్తున్న వారికి అంతే లేదు. పేదరికం వెక్కిరిస్తూ సుమారు 20 శాతం దాకా ఉంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే కేంద్ర ప్రభుత్వ హామీ కలగానే మిగిలిపోయింది, ప్రజల అకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తామని ఇచ్చిన హామీ నీరుగారిపోయింది. ప్రకటనలో మాత్రం ప్రపంచంలో భారతదేశం మూడవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తున్నది అనే మాట పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా అనేక సమస్యలతో అతరాకుతులమవుతున్న భారతావనిని చూస్తే అర్థమవుతుంది. దీనికి తోడు రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారంలో తప్పులకు పాల్పడడం, జరిగిన పొరపాట్లను అంగీకరించకపోవడం, ప్రశ్నించి, ప్రతిఘటించి తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులు కర్షకులు చేతివృత్తుల వాళ్ళు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉద్యోగులు, విద్యార్థులు కాంట్రాక్టర్లు తదితర వర్గాల పోరాటాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయడంతో పాటు దేశంలోని వేలాది కారాగారాలలో కోట్లాదిమంది విచారణ ఖైదీలు గానే దశాబ్దాలు గడుపుతున్నారంటే ఈ నిండు వాస్తవాలను దాచి పేరుకు మూడవ ఆర్థిక వ్యవస్థ అంటే అంగీకరించేది ఎలా? ప్రపంచంలోనే భారతదేశంలో యువత ఎక్కువగా ఉందనే మాట గత పది సంవత్సరాలుగా నినదించబడుతున్న తరుణంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరిగిన నీట్ పరీక్ష తదనంతర ఫలితాల క్రమంలో ఉద్భవించిన ప్రజా ఉద్యమాలు కొత్త రూపును సంతరించుకున్న విషయం, నిరాశ స్పృహలతో కొట్టుమిట్టాడుతున్నయువత, ప్రజానీకానికి కొంత ఊరట కలిగిస్తున్నాయనటంలో సందేహం లేదు అని సామాజిక రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కాక్రోచ్ జనతా పార్టీ పేరున ఈ సంవత్సర ప్రారంభంలో దేశవ్యాప్తంగా నిర్వహించినటువంటి నీట్ పరీక్షలో అనేక అవకతవకలు జరిగినాయి అని వాటిని రద్దు చేయాలని అందుకు బాధ్యుడైనటువంటి కేంద్ర విద్యామంత్రిని భర్త రఫ్ చేయాలని ప్రధాన డిమాండ్ తో జూలై 2026, 20వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగిన విషయం తెలుసు. యువతను ప్రధానంగా కాకురోచ్ లతో భారత సిజెఐ పోల్చినట్టు ఆ తర్వాత యువత తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే నేపముతో అదే కాక్రోచ్ పేరుతో జనతా పార్టీని ఇంస్టాగ్రామ్ లో ప్రారంభిస్తే కొద్ది రోజుల్లోనే అసమ్మతి కలిగిన లక్షలాదిమంది సభ్యులుగా చేరడం సమీకరించబడడం నిరసన ప్రదర్శన విజయవంతం చేయడం చకచకా సాగిపోయినాయి. ఒక దశలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు వీరితో చర్చలు జరిపినప్పటికీ రాజీనామా తప్ప పరిష్కారం లేదని మొరాయిశీ చడంతో పార్లమెంట్ నడుస్తున్నటువంటి సమయములోనే కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదు. ఆ రకంగా ప్రధాన డిమాండ్ తో పాటు మొదటి విజయాన్ని తమ ఖాతాలో వేసుకున్నటువంటి కాక్రోచ్ జనతా పార్టీ యువత దేశంలో ఉన్నటువంటి అనేక ఆరోపణలు అవినీతి ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్రను పోషించడానికి ఉద్యమాలను ఆయుధంగా మలుచుకోవాలని సశీ సిద్ధమైన విషయం మనందరికీ తెలుసు. ప్రధానంగా దేశ ప్రజలందరిని పట్టిపీడిస్తున్న సమస్య విద్యా వైద్యం నాణ్యమైన స్థాయిలో ప్రభుత్వ రంగంలోనే నిర్వహించబడాలని పేద కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నాయని వాదన కూడా బలంగా ఆ పార్టీ దృష్టికి వచ్చినట్లు కొంతమంది ప్రజలు కూడా పార్టీకి ప్రాతినిధ్యం చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలనే ఆలోచన చేసినట్లు పత్రికల్లో వినబడింది కనబడింది. లక్షలాదిమంది అసమ్మతి నిరసనగళం ఎన్ని శక్తులున్న ప్రభుత్వం ముందు అయినా గెలిచి తీరుతుంది అనడానికి ఇది ఒక నిదర్శనం. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలపైన ఎక్కు పెట్టడానికి సిద్ధమవుతున్నటువంటి తరుణంలో 15వ ఆగస్టు 2026 రోజున ఢిల్లీలోని ఎర్రకోట బురుజుల పై నుండి ప్రధానమంత్రి ఈ దేశంలో మావోయిస్టులను అంతం చేశామని ప్రస్తుతము మేధోపరమైనటువంటి నక్సల్స్ ఇవ్వాళ అసమ్మతి ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నారని ప్రస్తావిస్తూ వాళ్లను ఒంటరి చేయాల్సినటువంటి అవసరం ఉందని అలాంటి వాళ్లను దిమాగి నక్సల్స్ పేరుతో ప్రస్తావిస్తూ కఠినంగా వ్యాఖ్యానించడం, కేంద్ర ప్రభుత్వ ఆధిపత్య భావనకు నిదర్శనం కాగా అవును అసమ్మతి వాస్తవాలు, ప్రశ్న, ప్రతిఘటన తెలిపే ప్రతి వాళ్లు కూడా నక్సల్స్ అయితే మేము కూడా దిమాగి నక్సల్స్ మే అని మాజీ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు కేజ్రీవాల్ తో సహా అనేక మంది రాజకీయ నాయకులు మేధావులు ముందుకు వచ్చి ప్రభుత్వానికి సవాలు విసరడం కేంద్ర ప్రభుత్వానికి మరో తలనొప్పిగా మారింది. ఆలోచనకు ప్రశ్నకు ప్రతిఘటనకు తమ డిమాండ్ల సాధనకు పోరాటం చేయక ప్రతి రంగం కూడా సాధించుకున్న సందర్భం లేనేలేదు. అలాంటప్పుడు ప్రశ్నిస్తే నేరస్తులని ది మాగి నక్సలైట్లు అనే పేరుతో శిక్షించడానికి కేంద్రం పూనుకున్నదా? ఇదే వాస్తవం అయితే ప్రజల ఉనికి ప్రశ్నార్థకమేనా? ఎంతోమంది బుద్ధి జీవులు మేధావులను ఈ నేపముతో శిక్షించడానికి కేంద్ర ప్రభుత్వ పన్నాగమా అని మేధావులు ప్రశ్నిస్తూ ఉంటే ఆ వెనువెంటనే అసహనంతో ఉన్నటువంటి యువత ది మాగి నక్సల్స్ పార్టీ పేరుతో ఆవిరిభవించడం చక చకా సాగిపోయినాయి. ప్రజలను అమాయకులుగా బానిసలుగా యాచకులుగా మార్చిన పాలకుల యొక్క కుటిలపన్నాగాలను ఇంకా నా ఇకముందు సాగనివ్వం అనే నినాదంతో ఈ రెండు పార్టీలు కూడా సత్వరమే స్పందించడం సంతోషదాయకం. కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చుకోవడమే కాదు అందుకు తగిన మూల్యం కూడా చెల్లించుకోవలసి ఉంటుందని మౌలిక డిమాండ్ కోసం ఈసారి పట్టుబట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలలో ప్రధానంగా అసమానతలు అంతరాలు దోపిడీ పీడన వంచన అవమానాలు సంపద కేంద్రీకరణ వంటి వాటి వలన పేదరిక మరీ పెరిగి అన్నార్తులు శరణార్థులకు అంతే లేకుండా పోయింది. ఈ సందర్భంలో ప్రధానంగా సమాజాన్ని ప్రభావితం చేస్తున్న ఉపయోగకరమైనటువంటి విద్యా వైద్యం ప్రైవేట్ రంగంలోకి చేరిపోవడంతో ప్రజలు తమ కొనుగోలు శక్తిని కోల్పోయి మరి పేదరికంలోకి నెట్టు వేయబడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు మనకు తెలుసు. ఈ దుస్థితి నుండి రక్షించుకోవాలంటే అసమానతలు అంతరాలను తొలగించాలంటే సంపదను భూమిని అందరికీ సమానంగా పంచుకునే వ్యవస్థ రావాలంటే ప్రజలు ఆరోగ్యంగా చైతన్యంగా ఉండాల్సినటువంటి అవసరం ఎంతగానో ఉంది. అందుకు ప్రధాన కారకాలైనటువంటి ఉచిత విద్య ఉచిత వైద్యం ప్రజలకు అందుబాటులోకి చట్టబద్ధంగా తీసుకువస్తే, బడ్జెట్లో కొటారి సూచించినట్లుగా హెచ్చు నిధులను కేటాయించగలిగితే, రాబోయే రోజుల్లో పేదరికాన్ని కొంతవరకైనా అధిగమించి మానవాభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుంది. కాక్రోచ్ జనతా పార్టీ దిమాగీ నక్సల్స్ పార్టీ ఇంకా చట్టబద్ధంగా చట్టపరిధిలో పోరాడుతున్నటువంటి యువత ప్రధానంగా ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు ఉంచి దేశవ్యాప్తంగా అవినీతికి ఆస్కారం లేనటువంటి నూతన వ్యవస్థను ఆవిర్భవింప చేసే క్రమంలో అంతిమంగా సమసమాజాన్ని స్థాపించే దిశగా కదలాలని ఈ ఉద్యమ పార్టీలు ప్రధానంగా యువత నాయకత్వంలో కొనసాగడాన్ని మరొక్కమారు యువతకు మరింత భవిష్యత్తు చేకూరాలని సామాజిక రాజకీయ నిపుణులు ఆశిస్తున్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలను యువతకు అందించకుండా నిర్వీర్యము చేస్తూ తమ పబ్బము గడుపుకోవడం వల్లనే నిరాశానిస్పృహలకు లోనైనటువంటి యువత ఈ ఉద్యమాన్ని చేపట్టిందని గుర్తించడం ఇప్పటికైనా పాలకులకు చాలా అవసరం.

**( ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు)**

# సురక్షితమైన బాల్యం కోసం షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం

**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**




విద్యార్థులకు సురక్షితమైన బాల్యాన్ని అందించడంతో పాటు బాలలపై జరిగే వేధింపులు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు మల్కాజిగిరి షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బొల్లారం, త్రిశూల్పార్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ పనితీరు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలలపై వేధింపులు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నివారణ, లింగ సమానత్వం వంటి అంశాలపై పోలీసులు విద్యార్థులకు వివరించారు. అలాగే పాఠశాలలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రుణ యాప్ల వల్ల కలిగే ప్రమాదాలు, ర్యాగింగ్ నిరోధం, టీ-సేఫ్ యాప్ వినియోగం తదితర అంశాలపై




అవగాహన కల్పించారు. వివిధ సంఘటనలను ఉదాహరణగా వివరిస్తూ.. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సమస్యను ఎవరికి తెలియజేయాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలనే విషయాలను విద్యార్థులకు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వేధింపులకు సంబంధించిన ఘటనలు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. "సురక్షిత బాల్యం -- భద్రమైన సమాజం" అనే సందేశంతో విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా బాలల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పోలీసులు సూచించారు. మల్కాజిగిరి పోలీసులు -- మీ భద్రతే మా బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు.

# పాలకూర్ల భార్గవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ ఆగస్టు 23**

వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తస్మా యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం గౌడ్ కుమారుడు పాలకూర్ల భార్గవ్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు చేతు లకు తీవ్ర గాయాలు కాగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి భార్గవ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూరియా అడిగిన రైతుపై దాడి.




**దౌల్తాబాద్ ఆగస్టు 23**

యూరియా కోసం బుక్ చేసుకున్న రైతు తనకు కేటాయించిన యూరియా ఇవ్వాలని అడగడంతో దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జ్యోతి ట్రేడర్స్లో వివాదం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. యూరియా అడిగిన రైతుపై జ్యోతి ట్రేడర్స్ యజమాని గోపిశెట్టి శ్రీనివాస్ కుమారుడు దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు.రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, బుక్ చేసుకున్న యూరియా కోసం దుకాణానికి వచ్చిన రైతుపై దాడి జరగడం పట్ల స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులతో దుకాణదారులు మర్యాదగా వ్యవహరించాలని, యూరియా పంపిణీలో పారదర్శకత పాటించాలని వారు కోరుతున్నారు. ఘటనపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. రైతుపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం



**తుర్కపల్లి ,ఆగస్టు 23** తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త బృందం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామంలోని అన్ని పురవీధులు తిరుగుతూ హరే రామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పారం నాగేష్, కందుకూరి అమర్నాథ్, మడిగే వెంకటస్వామి, గని ముక్కుల వెంకట చారి, ఆకుల సిద్ధులు, పాముల జంగయ్య తదితరులు పాల్గొన్నారుద

# కరెంటు షాక్ తో ఆవు మృతి



కరెంటు షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జూపల్లి బాలస్వామి తన వ్యవసాయ పొలం వద్ద కరెంటు షాక్ తో మృతి చెందిందని ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. సుమారు లక్ష రూపాయల విలువ గల ఆవు మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## భగత్ ఇంటి పెరటిలో పూసిన బ్రహ్మ కమలం.

### అరుదైన పుష్పానికి ప్రత్యేక పూజలు......





**రాజాపేట, ఆగస్టు 23**
రాజాపేట మండలం జాల గ్రామంలోని భగత్ సింగ్ ఇంటి పెరటి స్థలంలో అరుదైన బ్రహ్మ కమలం పుష్పం పూసింది. ఏకాదశి పర్వదినం రోజు శనివారం రాత్రి బ్రహ్మ కమలం వికసి ంచడంతో ఠాగూర్ భగత్ సింగ్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారి ఠాగూర్ శాన్వి చే ప్రత్యేక పూజలు చేయించారు మంగళహారతి, త్రిదళ బిల్వంతో బ్రహ్మ కమలానికి పూజలు జరిగాయి. అరుదైన పుష్పాన్ని చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో భగత్ ఇంటికి తరలివచ్చారు.

## బీర్ల ఫౌండేషన్ ద్వారా బియ్యం అందిస్తున్న పిండికూర మహేష్



**రాజాపేట ఆగస్టు 23** రాజపేట గ్రామంలో ఇటీవల మరణించిన సిరిపంగ నరసింహులు కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పిండికూర మహేష్, ఐరేని నవీన్, రేగు సిద్ధులు, ఎర్ర గోకుల కిష్టయ్య, కొత్త ఉమేష్, శిగుళ్ళ మల్లేష్,ఎమ్ డి హైమద్,ఎర్రగోకుల అశోక్, సిరిపంగ కరుణాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ.



**రాజాపేట ఆగస్టు 23**
మండల కేంద్రమైన రాజపేట నెహ్రూ నగర్ లో ఉన్న పోచమ్మ గుడి స్థానంలో నూతన దేవాలయ నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయపద్ధంగా, వేదమంత్రోచారణలతో, ప్రముఖ వాస్తు పంతులు శ్రీనివాస రుషి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ నిర్మాణ, సలహా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, ఆడెపు రామకిష్టయ్య, పొట్టబత్తిని నరహరి, కూర ఉప్పలయ్య, సాధనబోయిన శంకర్, సురేష్ , ఎర్ర గోకుల జశ్వంత్ ,చలిమిడి వెంకటేష్, కాకల్ల ఉపేందర్, కాకళ్ళ చిన్న ఉపేందర్,చిగుళ్ల బీరయ్య, రేగు సిద్ధులు, కాకల్ల రామచంద్రం, చలమలపల్లి లక్ష్మన్, నాగపురి పుల్లయ్య, ప్రవీణ్, చుంచు నారాయణ, సకినాల ఉపేందర్,నాగరాజు ,వడ్డెర ఐలయ్య, పాల్గొన్నారు.

## లోక కల్యాణార్థం రామకోటి లిఖిత మహాయజ్ఞం

**- రాంసాగర్‌లో భద్రాచల రామకోటి పుస్తకాల పంపిణీ చేసిన**
**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్ ఆగస్టు 23**
లోకకల్యాణమే లక్ష్యంగా, శ్రీరామ నామమే శక్తిగా శ్రావణమాసంలో 10 కోట్ల శ్రీరామ నామ లిఖిత మహా సంకల్పానికి శ్రీరామ కోటి భక్త సమాజం శ్రీకారం చుట్టిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఆదివారం రాయిపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని రామాలయంలో భద్రాచలం నుంచి వచ్చిన నూతన రామకోటి పుస్తకాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ రామనామం పలికే, లిఖించే ప్రతి హృదయం పవిత్రమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరామ నామాన్ని స్మరిస్తూ, లిఖిస్తూ ఈ మహా సంకల్పంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 10 కోట్ల లిఖిత శ్రీరామ నామాలను పూర్తి చేసి భద్రాచలానికి సమర్పించడమే మహా సంకల్పమని, ఇది కేవలం లిఖిత యజ్ఞం మాత్రమే కాకుండా భక్తి, ధర్మం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించే మహోద్యమమని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా భక్తులను అధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్నామని తెలిపారు.రామాలయ అధ్యక్షులు ఎనిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ తమ గ్రామ భక్తులకు ఇంతటి మహాభాగ్యాన్ని కల్పించిన రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నాగేష్, శ్రావణ్, బిక్షపతి, మెట్టయ్య, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ స్టాంపులతో మోసాలు.. ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
నకిలీ రబ్బర్ స్టాంపులు, బోగస్ చెల్లింపు వివరాలతో వ్యాపార సంస్థను మోసం చేసి లక్షల రూపాయల విలువైన సరుకును ఎత్తుకెళ్లిన ముగ్గురు నిందితులను గోషామహల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 300/2026 కింద దీఎెలోని వివిధ సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. బేగంబజార్‌లోని వినోద్ ఇంపెక్స్ యజమాని కరణ్ కుమార్ ఈ నెల 21న గోషామహల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వద్ద రెగ్యులర్ కస్టమర్లుగా ఉన్న మహమ్మద్ అక్బర్, మహమ్మద్ అలీమ్‌లు JAI BABA KI -- V.TC. -- PAID అనే నకిలీ రబ్బర్ స్టాంప్‌ను తయారు చేసుకుని, బిల్లులు చెల్లించినట్లుగా చూపిస్తూ వినోద్ డ్రై ఫ్రూట్స్ నుంచి సరుకును తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
గత రెండున్నర నెలల్లో సుమారు రూ.24.16 లక్షల విలువైన సరుకును ఎలాంటి చెల్లింపులు చేయకుండానే తీసుకెళ్లి, బయట విక్రయించి అక్రమంగా లాభపడినట్లు పోలీసులు తెలిపారు. స్టాక్ రికార్డులను పరిశీలించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వ్యాపారి ప్రశ్నించగా అలీమ్ తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. బకాయి మొత్తానికి సంబంధించి ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక టీవీని అప్పగించినట్లు వెల్లడించారు. మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరారు.

**ముగ్గురి అరెస్ట్**
ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన గోషామహల్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 22న దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి

**FORGERY OF VALUABLE SECURITY, USING FORGED DOCUMENT/ELECTRONIC RECORD AS GENUINE, COMMON INTENTION IN THE LIMITS OF GOSHAMAHAL PS, GOSHAMAHAL DIVISON GOLCONDA ZONE**



| A1) Mohd Akber S/o Mohd Zameer | A2) Mohd Aleem S/o Mohd Zameer | A3) Mohammed Khasim Pasha S/o Mohammed Nazeer Ahmed |
|---|---|---|

తీసుకున్నారు. విచారణలో నేరానికి సంబంధించిన వివరాలు వెలుగులోకి రావడంతో వారిని అరెస్ట్ చేసి శు×ూజజీవీ కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**నిందితుల వివరాలు**
ూ1 మహమ్మద్ అక్బర్, మహమ్మద్ జమీర్ కుమారుడు, శాస్త్రీపురం, మైలార్‌దేవ్‌పల్లి.
ూ2 మహమ్మద్ అలీమ్, మహమ్మద్ జమీర్ కుమారుడు, శాస్త్రీపురం, మైలార్‌దేవ్‌పల్లి.
ూ3 మహమ్మద్ ఖాసిమ్ పాషా, మహమ్మద్ నజీర్ అహ్మద్ కుమారుడు, శాస్త్రీపురం, మైలార్‌దేవ్‌పల్లి.

**మూడు మొబైల్ ఫోన్లు, బోగస్ స్టాంప్ స్వాధీనం**
నిందితుల నుంచి వివో ఎ27 ప్రో, వివో51 ప్రో 5+, శామ్‌సంగ్ గెలాక్సీ ూ36 5+ మొబైల్ ఫోన్లతో పాటు "జీూ× BABA KI -- V.TC. -- PAIDµµ అని ఉన్న ఒక సెల్ఫ్ ఇంక్ రబ్బర్ స్టాంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వ్యాపారులకు పోలీసుల సూచనలు**
నకిలీ స్టాంపులు, బోగస్ బిల్లులతో జరిగే మోసాల పట్ల వ్యాపారులు, హోల్‌సేలర్లు, దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలని గోషామహల్ పోలీసులు సూచించారు. సరుకును డెలివరీ చేసే ముందు నగదు లేదా బ్యాంకు ఖాతాలో చెల్లింపు నిజంగా జమ అయిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు.కేవలం స్టాంపులు లేదా చేతిరాత రసీదులను నమ్మకుండా, క్యాషియర్ రికార్డులు, బ్యాంకు లావాదేవీలు, అధికారిక అకౌంటింగ్ రికార్డుల ద్వారా చెల్లింపులను ధృవీకరించుకోవాలని సూచించారు. అనుమానాస్పద స్టాంపులు లేదా లావాదేవీలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.నేరస్థులను స్వయంగా శిక్షించకుండా పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలకు సహకరించాలని గోషామహల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కేసు దర్యాప్తును గోషామహల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టారు.

# ప్రభుత్వ భూమిలో నిర్మాణం.. రెవెన్యూ నోటీసు తొలగించి అక్రమ నిర్మాణం కొనసాగింపు?

**● సర్వే నంబర్ 59లో భారీ నిర్మాణం..**

**అధికారుల హెచ్చరిక బోర్డుకే దిక్కులేదా?**






**శేర్లింగంపల్లి: ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
శేర్లింగంపల్లి రెవెన్యూ మండలం పరిధిలోని కొండాపూర్ గ్రామం సర్వే నంబర్ 59లో ప్రభుత్వ భూమిపై భారీ బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూమి ప్రభుత్వ భూమి అని స్వయంగా రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన బోర్డులో పేర్కొన్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై స్థానికుల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన బోర్డులో "ప్రభుత్వ స్థలం --** ూఎ.చీశీ.59, కొండాపూర్ విలేజ్" అని స్పష్టంగా పేర్కొంటూ, ఈ భూమిలో ఆక్రమణలు, చొరబాట్లు లేదా అనధికార నిర్మాణాలు పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు పేర్కొన్నారు.అయితే స్థానికుల ఆరోపణల ప్రకారం.. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన నోటీసు/హెచ్చరిక బోర్డును తొలగించిన అనంతరం అదే స్థలంలో నిర్మాణ పనులు మరింతగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అక్కడ భారీ నిర్మాణం జరుగుతున్న దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి.

**నోటీసు పెట్టినా.. నిర్మాణం ఆగలేదా?**
ప్రభుత్వ భూమిగా రెవెన్యూ శాఖ గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన స్థలంలో నిర్మాణం కొనసాగుతుండటంతో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**రెవెన్యూ శాఖ బోర్డు ఎందుకు తొలగించబడింది?**
బోర్డు తొలగించిన తర్వాత నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయి?నిర్మాణదారులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి ఎవరి అనుమతులు ఉన్నాయి?నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?

**అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.**
అధికారులే స్పష్టత ఇవ్వాలి
సర్వే నంబర్ 59కు సంబంధించి రెవెన్యూ రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ భూమి అని నిర్ధారించినట్లయితే అక్కడ జరుగుతున్న నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో నిర్మాణానికి సంబంధించి ఏవైనా చట్టబద్ధమైన అనుమతులు ఉంటే వాటి వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ శాఖ ముందే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, ఆ తర్వాత అది తొలగించబడినా నిర్మాణం కొనసాగుతున్నట్లయితే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన అధికారులు.. అదే స్థలంలో భారీ నిర్మాణం జరుగుతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదన్నది ఇప్పుడు కొండాపూర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# నోటీసులు ఇచ్చినా ఆగని ఆక్రమణ?

● సర్వే నంబర్ 329లో 283 గజాల ప్రభుత్వ స్థలంపై నిర్మాణం.. రెవెన్యూ అధికారుల చర్యలపై ప్రశ్నలు






**కుత్బుల్లాపూర్: ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సుమారు 283 గజాల ప్రభుత్వ స్థలాన్ని మాజీ కార్పొరేటర్ ఆక్రమించి భవనం నిర్మించారనే ఆరోపణలు ఉండగా, ఈ నిర్మాణానికి సంబంధించి అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ తదుపరి చర్యలు ఏమయ్యాయన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.సర్వే నంబర్ 329కు సంబంధించి రెవెన్యూ శాఖ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా పేర్కొన్న భాగాలపై గతంలోనే అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. నిర్మాణానికి సంబంధించిన అక్రమా లపై సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, నోటీ సుల అనంతరం కూడా నిర్మాణం కొనసాగడం లేదా నిర్మాణం యథాతథంగా ఉండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నోటీసులు ఇచ్చిన అధికారులు.. తదుపరి చర్యలు ఎక్కడ?**
ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరిగిందని గుర్తించినప్పుడు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడం మాత్రమే కాకుండా, ఆక్రమణను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత ఉంది. అయితే ఇక్కడ అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాత భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**నోటీసులు జారీ చేసిన తర్వాత నిర్మాణంపై స్టేటస్ ఏమిటి?**
ప్రభుత్వ భూమి అని రికార్డుల్లో ఉంటే ఆక్రమణను ఎందుకు తొలగించలేదు?
నిర్మాణానికి అనుమతులు ఎలా లభించాయి?
అధికారులు ఇచ్చిన నోటీసులను ఎందుకు అమలు చేయలేదు?
అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

**రికార్డులు.. నోటీసులు ఉన్నా ఎందుకు మౌనం?**
సర్వే నంబర్ 329కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, అధికారులు జారీ చేసిన నోటీసులు, స్థల పరిశీలన వివరాలను బహిర్గతం చేసి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు అధికారిక విచారణలో తేలితే, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారులు నోటీసులు ఇచ్చారు.. మరి ఆ నోటీసులపై చర్యలు ఎక్కడ? ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ శాఖ తదుపరి అడుగు ఏమిటి? అనే ప్రశ్నలు గాజులరామారం పరిధిలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.ఈ వ్యవహారంపై సంబంధిత మాజీ కార్పొరేటర్ వివరణతో పాటు రెవెన్యూ అధికారుల అధికారిక స్పందనను కూడా ప్రచురణలో పొందుపరచడం సముచితం.

# కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా బూరుగు శేఖర్ రెడ్డి



**రాజాపేట ఆగస్టు 23**
రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి బూర్గు శేఖర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు శేఖర్ రెడ్డిని అభినందించారు. రైతుల ప్రయోజనాల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని తనను గుర్తించి పదవి బాధ్యతలు అప్పగించినందుకు బూర్గు శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

# జనగాం కౌన్సిలర్ కు నమిల లో ఘన స్వాగతం.

- ఘనంగా సత్కరించి అభినందించిన స్థానికులు.



**రాజాపేట ఆగస్టు 23**
రాజాపేట మండలం నమిల గ్రామంలో ఆదివారం జనగాం మున్సిపల్ 9వ కౌన్సిలర్ గునిగంటి వెన్నెల రామకృష్ణకు ఘనంగా స్వాగతం పలికి శాలువలతో సత్కరించి ప్రశంసించారు. స్వగ్రామము నెమలకు వచ్చిన జనగామ కౌన్సిలర్ గునిగంటి వెన్నెల రామకృష్ణ కు గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు మహిళలు రైతులు జర్నలిస్టులు సత్కరించారు. సర్పంచి పులి రాజు ముదిరాజ్, ఉప సర్పంచ్, మార్క శివ, మాజీ సర్పంచ్ మేకల రమేష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అన్ని పార్టీల నాయకులు పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గునిగంటి వెన్నెల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రిడ్జ్ ల వద్ద గుంతలు.... సమీపంలో ఇసుక కుప్పలు

- బేగంపేట వాగు నుండి బ్రిడ్జి నిర్మాణం పేరుతో మోసం....
- అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కాంట్రాక్టర్లు.....




**రాజాపేట ఆగస్టు 23**
రాజపేట మండలంలోని బ్రిడ్జి నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. మండలంలోని పారుపల్లి బేగంపేట కాల్వపల్లి గ్రామాల సమీపంలో బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతుండగా వాగులోని ఇసుకను కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా తోడుతున్నారు. కోట్ల రూపాయల టెండర్ తో ఫ్రిడ్జ్ నిర్మాణాలు జరుగుతుండగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను వాడుతున్నారు. వాగులోని ఇసుకను ఉచితంగా, ఎవరి అనుమతులు లేకుండా టెండర్ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక వాడుతున్నారని గ్రామస్తులు ప్రయాణికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి బ్రిడ్జ్ నిర్మాణాలు పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కిడ్నాప్, దాడి కేసులో ఐదుగురి అరెస్ట్


● ఆర్థిక వివాదంతో వ్యక్తులను నిర్బంధించి డబ్బులు, వాహనాలు డిమాండ్.. గోషామహల్ పోలీసుల చర్య

**PRESS NOTE ON AUTOMOBILE THEFT OF KIDNAP FOR RANSOM, EXTORTION, SIMPLE HURT, CRIMINAL INTIMIDATION OFFENCE IN THE LIMITS OF GOSHAMAHAL PS, GOSHAMAHAL DIVISON GOLCONDA ZONE**


A1) Karan Kumar S/o Radhe Shyam


A3) Hanuman Ram S/o Late Binja Ram


A6) Devi Lal S/o Santhu Prasad Yadav


A10) Shambhu Kumar, S/o Tuli Ram


A11) Jumar@ Jumar Gujjar, S/o Moti Ram

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 23: (పీపుల్స్ న్యూస్)**
ఆర్థిక వివాదాల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులను అక్రమంగా నిర్బంధించి, దాడి చేసి డబ్బులు, వాహనాలు డిమాండ్ చేసిన కేసులో ఐదుగురు నిందితులను గోషామహల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 301/2026 కింద దీచీూలోని వివిధ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. బాధితుడు మహమ్మద్ అక్బర్, అతని సోదరుడు మహమ్మద్ అలీమ్ గత రెండేళ్లుగా బేగంబజార్‌లోని వినోద్ ఇంపెక్స్ నుంచి డ్రై ఫ్రూట్స్ కొనుగోలు చేస్తున్నారు. అయితే స్టాంప్ ఫోర్జరీ ద్వారా సుమారు రూ.8 లక్షల ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఈ నెల 20న వినోద్ ఇంపెక్స్ యజమాని కరణ్ కుమార్, అతని అనుచరులు అక్బర్, అలీమ్‌లను గోదాంలో నిర్బంధించినట్లు పోలీసులు తెలిపారు.బాధితులపై చేతులతో, స్టీల్ పైపులతో దాడి చేసి, చేతులు కట్టేసి వీడియోలు తీసినట్లు, వాటిని సోషల్ మీడియాలో పెడతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడికి వచ్చిన బాధితుల తల్లిదండ్రులను కూడా నిర్బంధించి దుర్భాషలాడినట్లు పోలీసులు తెలిపారు.

**రూ.2 లక్షలు.. కారు, ఆటో డిమాండ్**
నిర్బంధం నుంచి విడుదల చేయాలంటే రూ.2 లక్షల నగదుతో పాటు ఒక కారు, ఒక ఆటో ఇవ్వాలని నిందితులు డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నిర్బంధం, దాడులు 21.08.2026 తెల్లవారుజాము వరకు కొనసాగినట్లు వెల్లడించారు.అనంతరం ఇరువర్గాలు గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోగా, గాయపడిన బాధితులను చికిత్స కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


**ఐదుగురి అరెస్ట్**
విశ్వసనీయ సమాచారం మేరకు గోషామహల్ పోలీసులు ఈ నెల 22న దాడులు నిర్వహించి ాూ1 కరణ్ కుమార్, ాూ3 హనుమాన్ రామ్, ాూ6 దేవి లాల్, ాూ10 శంభు కుమార్, ాూ11 జుమార్ అలియాస్ జుమార్ గుర్జర్లను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిని అరెస్ట్ చేసి శఎ× ాూజజీవీ కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**పరారీలో మరో ఏడుగురు**
ఈ కేసులో ాూ2 శుభమ్ పరిహార్, ాూ4 తరుణ్, ాూ5 మనీష్, ాూ7 ప్రవీణ్, ాూ8 పంకజ్, ాూ9 దత్తాతో పాటు మరికొందరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని కూడా త్వరలో అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**కార్లు, ఆటో, మొబైల్ ఫోన్లు స్వాధీనం**
పోలీసులు నిందితుల నుంచి ఒప్పో =వఆశీ13, వివో ఎ40 ప్రో స్మార్ట్‌ఫోన్లతో పాటు లిస్విఫ్ట్ డిజైర్ కారు (ఝా 09 ఖాూ 5574), ఇండికా కారు (ఝా 07 ఖదీ 9943), ఆటో (ఝా 11 ఖజ 3370)లిను స్వాధీనం చేసుకున్నారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు**
ఆర్థిక వివాదాలు, వ్యాపార లావాదేవీలు లేదా మోసాలకు సంబంధించిన సమస్యల్లో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గోషామహల్ పోలీసులు హెచ్చరించారు. వివాదాలు ఉంటే పోలీసులను లేదా న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు.ఎవరినైనా అక్రమంగా నిర్బంధించడం, భౌతికంగా దాడి చేయడం, బెదిరించి డబ్బులు లేదా ఆస్తులు డిమాండ్ చేయడం నేరమని స్పష్టం చేశారు. వ్యక్తిగత వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గోషామహల్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కేసు దర్యాప్తు గోషామహల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది.

# ఎంజి యూత్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక:



**చిట్యాల,ఆగస్టు 23**
చిట్యాల పట్టణానికి చెందిన 9వ వార్డు ఎంజి యూత్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశాన్ని మర్యాదపూర్వక కలిశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ యువజన సంఘాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ ఎంజి యూత్ యువజన సంఘం సభ్యులను ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బెల్లి సత్తయ్య, అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రవి, కోశాధికారి జడల మహేష్, గౌరవ సలహాదారులు ఏళ్ల మల్లేశం, బొడ్డుపల్లి చంద్రశేఖర్, కొలను చెల్మి జంగయ్య, కొలను చెల్మి మల్లేష్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల తిరుపతిరెడ్డి, ఊట్కూరి బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు గండూరి రవి, బంధారపు నరేష్ , ప్రచార కార్యదర్శి సిలివేరు కిరణ్ ,నల్ల మహేందర్ రెడ్డి, మాసంపల్లి బిక్షం, శేరి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌డీఎస్ సమావేశాల్లో ఆరోగ్య కేంద్రాల అభివృద్ధిపై సమీక్ష

మేడ్చల్--మల్కాజిగిరి:ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)





జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఖూనజ మేడ్చల్, ఖూనజ కూకట్‌పల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షామీర్‌పేట్లకు సంబంధించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎణూ) సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో ఆయా ఆరోగ్య కేంద్రాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, రోగులకు మెరుగైన వైద్య సేవలు, పారిశుద్ధ్యం--పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే అవసరమైన వైద్య పరికరాలు, మందులు, ఇతర వైద్య సామగ్రి సమకూ ర్చడం, ఎణూ నిధులను సమర్థవంతంగా వినియోగించడం, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ఆరోగ్య కేంద్రాల ప్రస్తుత అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై కూడా సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డా. కె. ఆనంద్ అధికారులను ఆదేశించారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, మందులు, వైద్య పరికరాల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# సైబరాబాద్‌లో సురక్షిత భవిష్యత్తు కోసం 20 ఏళ్ల భాగస్వామ్యాన్ని పూర్తి చేసుకున్న SCSC

**పోలీస్--పరిశ్రమ--ప్రజల భాగస్వామ్యంతో భద్రత, సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రతపై విస్తృత చర్చ**







హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 23: (పీపుల్స్ న్యూస్)

సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ూజూజ) 20వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్ హైటెక్ సిటీలోని అవాసా హోటల్‌లో ఘనంగా నిర్వహించింది. »»Celebrating Two Decades of Trustworthy Partnership, Security & Growthµ' అనే థీమ్‌తో జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ పోలీసు అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, భద్రతా నిపుణులు, వైద్య రంగ ప్రతినిధులు, మీడియా, కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ూజూజని 23 ఆగస్టు 2006న సైబరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ రంగానికి భద్రత, రక్షణ అవసరాలను సమన్వయంతో పరిష్కరించేందుకు పోలీసు, పరిశ్రమ, ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు.

**భద్రతకు పోలీస్--పరిశ్రమ భాగస్వామ్యం కీలకం**

ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఖూూ మాట్లాడుతూ ఐటీ ఉద్యోగులు, ఐటీ రంగానికి సంబంధించిన ప్రజల భద్రత సైబరాబాద్ పోలీసుల ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా పోలీసులకు ూజూజ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. తెలంగాణ ఉద్యమం, కోవిడ్-19 మహమ్మారి వంటి క్లిష్ట పరిస్థితుల్లో పోలీస్, పరిశ్రమ, ఇతర భాగస్వామ్య సంస్థల సమన్వయం ద్వారా భద్రత, కార్యకలాపాలు, కమ్యూనిటీకి సంబంధించిన సవాళ్లను ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. సమస్యలు ఎదురైన తర్వాత స్పందించడం నుంచి ముందస్తు చర్యలు తీసుకుని ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించే దిశగా పోలీస్--పరిశ్రమ భాగస్వామ్యం అభివృద్ధి చెందిందని కమిషనర్ పేర్కొన్నారు. సురక్షితమైన, మరింత స్థిరమైన సైబరాబాద్ నిర్మాణానికి పోలీసు, పరిశ్రమ, ప్రజల మధ్య నిరంతర సహకారం అవసరమని తెలిపారు.

**ూజూజ ఏ 20 లోగో ఆవిష్కరణ**

కార్యక్రమంలో ూజూజ ఏ 20 లోగోను ఆవిష్కరించడంతో పాటు "జుఖుఎశ్రీఱఅస్త్ర జుౌవతీజూతీఱంవ -- 2 ఐవషుంవం శీట ూజూజ" పేరుతో రూపొందించిన ప్రత్యేక స్మారక పుస్తకాన్ని విడుదల చేశారు.ూజూజ మాజీ సెక్రటరీ జనరల్ డా. కృష్ణ యదుల సంస్థ ప్రారంభ దశలను గుర్తుచేసుకున్నారు. అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ ఐటీ కారిడార్‌కు సురక్షిత వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో పోలీసు, పరిశ్రమల మధ్య జరిగిన చర్చల నుంచి ూజూజ ఆలోచన రూపుదిద్దుకుందని తెలిపారు.

**నాలుగు అంశాలపై ప్యానల్ చర్చలు**

వార్షికోత్సవంలో మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, ప్రజారోగ్యంపై నాలుగు ప్యానల్ చర్చలు నిర్వహించారు."ఔష్ఖ్ ఐశీవం ×వీఖుఅ్ శీ ఖీవవశ్రీ ూఖుటవ?" అనే అంశంపై జరిగిన తొలి చర్చలో మహిళలు, చిన్నారుల భద్రత, సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించడం, భద్రతను ప్రతి ఒక్కరి జీవన నైపుణ్యంగా మార్చాల్సిన అవసరంపై చర్చించారురెండో ప్యానల్‌లో సైబర్ నేరాల నివారణ, డిజిటల్ ఆధారాలు, సైబర్ మోసాలపై అవగాహన, చట్ట అమలు సంస్థలు--టెక్నాలజీ నిపుణులు--ప్రజల మధ్య సమన్వయం అంశాలు చర్చకు వచ్చాయి. ఈ ప్యానల్‌లో డా. కల్మేశ్వర్ షింగెనవర్, డిప్యూటీ డైరెక్టర్ ూవూచీూా; రితి రాజ్, , ఐజూ కూకట్‌పల్లి; రఘు కన్నన్, ూజూజ జాయింట్ సెక్రటరీ; నాగేశ్వర్ రావు చల్లా పాల్గొన్నారు.

మూడో ప్యానల్‌లో రోడ్డు భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్, డ్రైవర్ శిక్షణ, ట్రాఫిక్ అమలు, మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్, సైబరాబాద్ సన్‌ప్రీత్ సింగ్, ఈ చర్చలో పాల్గొన్నారు.

నాలుగో ప్యానల్‌లో ప్రివెంటివ్ హెల్త్‌కేర్, ఫిట్‌నెస్, పోషకాహారం, సమిష్టి చర్యల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంపై చర్చించారు. ఐజూ శేరిలింగంపల్లి చ. శ్రీనివాస్, తో పాటు వైద్య, ఆరోగ్య రంగానికి చెందిన నిపుణులు పాల్గొన్నారు.

**సేవలందించిన వారికి సన్మానం**

కార్యక్రమం ముగింపులో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ప్యానల్ సభ్యులు, ప్రముఖులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ూజూజ జజూూ నవీద్ ఆలమ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన మాస్టర్ ఆఫ్ సెరిమనీస్‌గా వ్యవహరించి వివిధ సెషన్లు, ప్యానల్ చర్చలను సమన్వయం చేశారు.రెండు దశాబ్దాల ూజూజ ప్రయాణం పోలీస్--పరిశ్రమ--ప్రజల మధ్య నిరంతర భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. భద్రత, సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత, ప్రజారోగ్యం వంటి రంగాల్లో సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, ఆచరణాత్మక పరిష్కారాల వేదికగా ూజూజ కొనసాగుతోంది.

# కమ్యూనిటీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువగా మల్కాజిగిరి పోలీసులు

**- విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు.. సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన**

మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహనతో పాటు "మీ సురక్ష", "నేను సైతం 2.0" కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకన్నారు. స్థానికంగా ఎదురవుతున్న సమస్యలపై వివరాలు సేకరించి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.వాహనాల తనిఖీల ద్వారా రహదారి భద్రతను పర్యవేక్షిస్తూ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద సైబర్ లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు సూచించరు."మీ సురక్ష", "నేను సైతం 2.0" కార్యక్రమాల ద్వారా ప్రజలు పోలీసులతో కలిసి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని పోలీసులు కోరారు.ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం ద్వారా ప్రజా భద్రత, నేరాల నివారణకు మల్కాజిగిరి పోలీసులు ప్రాధాన్యత ఇస్తున్నారు.



# నీటి సమస్యకు పరిష్కారం.. గంగమ్మ గుడి వద్ద నూతన మోటర్



భిక్నూర్, ఆగస్టు 23

మండలంలోని పెద్దమాల రెడ్డి గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద గ్రామస్తులు, భక్తుల సౌకర్యార్థం నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేశారు. పాత మోటర్‌కు మరమ్మతులు నిర్వహించడంతో పాటు నూతన మోటర్‌ను బిగించడంతో నీటి సమస్యకు పరిష్కారం లభించింది.గ్రామస్తులు, భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ మోటర్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పిల్లి బాబు, నట్ట లింగం, అనిల్, రామస్వామి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గంగమ్మ గుడి వద్ద నూతన బోరు మోటర్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ర్యాగట్లపల్లిలో కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**భిక్నూర్, ఆగస్టు 23** మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నాగి రమేశ్ రెడ్డి ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేశ్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు కార్యకర్తలందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు.

# స్వామివారి సేవలో భక్త కుటుంబం.. అభిషేక పాత్రల విరాళం



**బిక్కనూరు, ఆగస్టు 23**

బిక్కనూరు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభు లింగ మహాక్షేత్రానికి భక్తి శ్రద్ధలతో అభిషేక పాత్రలు, గోడ గడియారాలను విరాళంగా అందజేశారు. ప్రముఖ న్యాయవాది గజ్జెల భిక్షపతి కుటుంబ సభ్యులు శ్రీ వాణి, శ్రీలేఖ, భార్గవి, వెంకట సాయి తదితరులు ఆలయానికి ఈ సామగ్రిని సమర్పించారు.స్వామివారి నిత్య పూజలు, అభిషేక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా అభిషేక పాత్రలను అందజేయడం పట్ల ఆలయ అర్చకులు, పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సేవా కార్యక్రమాలకు భక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఆలయ అనువంశిక అర్చకులు, పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దాత కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీ సిద్ధరామేశ్వర స్వామివారి ఆశీస్సులు దాత కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామగిరి శర్మ, రాజేశ్వర శర్మ, నవీన్ శర్మ, కమిటీ సభ్యులు చీకోటి ప్రభాకర్, భక్తులు, స్వామి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం సర్కిల్-57లో అక్రమ నిర్మాణాల జోరు!

**●టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు.. నోటీసులతోనే సరిపెడుతున్నారా?**

**●అక్రమ భవనాలకు అడ్డుకట్ట ఎక్కడ?.. ముడుపుల ఆరోపణలపై ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్**














**కుత్బుల్లాపూర్: ఆగస్టు 23 (పీపుల్స్ న్యూస్)**

గాజులరామారం సర్కిల్-57 పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ, ఆ తర్వాత కఠిన చర్యలు ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నోటీసులు ఇవ్వడం.. నిర్మాణాలు కొనసాగడం.. ఇదేనా టౌన్ ప్లానింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**నోటీసుల తర్వాత నిర్మాణాలు ఆగకపోవడంపై**

**అనుమానాలు**

అనుమతి లేని నిర్మాణాలపై నోటీసులు జారీ చేసినా, కొన్ని చోట్ల పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలను నిలిపివేయాల్సిన అధికారులు కేవలం నోటీసులకే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.నోటీసు ఇచ్చిన తర్వాత చర్య ఏమిటి? నిర్మాణం నిజంగా అక్రమమైతే ఎందుకు నిలిపివేయడం లేదు? అక్రమం కాదంటే అనుమతులు, నిబంధనల వివరాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదు? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు.

"మూడు పిలుపులు.. సక్రమం చేయకుంటే ఆక్రమమా?" స్థానికంగా మరో చర్చ కూడా సాగుతోంది. నిర్మాణదారులను పదేపదే కార్యాలయాలకు పిలిపించి, సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న నిర్మాణం సక్రమమైతే స్పష్టంగా చెప్పాలి.. అనుమతి లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారా?**

అనుమతి లేని నిర్మాణాలు కొనసాగితే ప్రభుత్వానికి రావాల్సిన నిర్మాణ రుసుములు, జరిమానాలు, ఇతర ఆదాయాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సర్కిల్-57 పరిధిలోని అనుమతులు, నిర్మాణ అనుమతులు, నోటీసులు, జరిమానాలు, తదుపరి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు రంగంలోకి దిగాలి**

గాజులరామారం సర్కిల్-57లో గత కొంతకాలంగా నిర్మాణాలపై వస్తున్న ఫిర్యాదులు, నోటీసుల వివరాలు, వాటిపై తీసుకున్న తదుపరి చర్యలను ఉన్నతాధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చి వదిలేశారా? నిర్మాణాలు ఎందుకు కొనసాగుతున్నాయి? ఎవరికి లబ్ధి చేకూరుతోంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్

నోటీసుల వెనుక అసలు కథ ఏమిటి?సర్కిల్-57లో ఉన్నతాధికారుల ప్రత్యేక తనిఖీలతోనే వాస్తవాలు ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారి అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.

**"ముడుపులు ముద్దు.. ఉద్యోగం వద్దు?"**

టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారి పనితీరుపై స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అక్రమ నిర్మాణాలకు సంబంధించి నోటీసులు జారీ చేసి, అనంతరం కొంతమంది నిర్మాణదారుల నుంచి ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి.అయితే ఇవి ప్రస్తుతం నిర్ధారణ కాని ఆరోపణలు మాత్రమే. సంబంధిత అధికారులు లేదా ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలు నిజమైతే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలకు అండగా ఎవరు?

వెలుగులోకి వస్తాయా? అన్నది వేచి చూడాలి.ఈ ఆరోపణలపై టౌన్

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
సోమవారం,
ఆగస్టు 24, 2026



## బంగ్లాను బండకేసి కొట్టిన ఆస్ట్రేలియా! దెబ్బకు 2 రోజుల్లోనే మ్యాచ్ క్లోజ్



డార్విన్ టెస్టులో చారిత్రాత్మక విజయం సాధించి ఆస్ట్రేలియాపై పైచేయి సాధించిన బంగ్లాదేశ్‌కు రెండో టెస్టులో మాత్రం ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మక్కే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్, 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ కేవలం 95 పరుగులకే ముగియడంతో మ్యాచ్ రెండో రోజుకే పూర్తయింది.తొలి టెస్టులో చరిత్ర.. రెండో టెస్టులో ఘోర పతనండార్విన్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శన చేసింది. ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసి, తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగుల భారీ స్కోరు సాధించింది. హసన్ మహమూద్ బౌలింగ్‌లో తొమ్మిది వికెట్లు, తంజిద్ హసన్ సెంచరీతో పాటు మెహిదీ హసన్ మిరాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్ ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టు విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ విజయానికి కేవలం ఆరు రోజుల తర్వాతే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మక్కే టెస్టులో బంగ్లా బ్యాటర్లు ఆస్ట్రేలియా పేసర్లను ఎదుర్కోలేకపోయారు.స్టార్క్ విధ్వంసం.. 64 పరుగులకే ఆలౌట్

మ్యాచ్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ వికెట్ తీసి బంగ్లాదేశ్ పతనానికి బాటలు వేశాడు. తన తొలి స్పెల్‌లోనే అద్భుతంగా బౌలింగ్ చేసిన స్టార్క్ 6/12 గణాంకాలతో చెలరేగాడు. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా తొలి ఆరు స్కోర్లు 0, 0, 9, 0, 5, 0గా ఉండటం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి నిదర్శనం. తొలి ఆరుగురు బ్యాటర్లలో నలుగురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు.

షరిఫుల్ పోరాటం వృథా


బంగ్లాదేశ్ బౌలింగ్‌లో షరిఫుల్ ఇస్లాం మాత్రం అద్భుతంగా రాణించాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో అతడు 7/48తో చెలరేగాడు. విదేశీ టెస్టులో బంగ్లాదేశ్ బౌలర్ సాధించిన అత్యుత్తమ గణాంకాల్లో ఇది ఒకటిగా నిలిచింది. షోరిఫుల్ ధాటికి ఆస్ట్రేలియా కూడా భారీ స్కోరు చేయలేకపోయింది. కామెరాన్ గ్రీన్ 67, నాథన్ లియాన్ 31 పరుగులతో రాణించడంతో ఆస్ట్రేలియా 210 పరుగులకు ఆలౌటైంది. దీంతో బంగ్లాదేశ్‌పై 146 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ

146 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ మళ్లీ కుప్పకూలింది. షాద్మాన్ ఇస్లాం ఒక్క పరుగుకే అవుట్ కాగా, మొమినుల్ హక్ తొలి బంతికే పెవిలియన్ చేరాడు. తంజిద్ హసన్ 9 పరుగులు, లిట్టన్ దాస్ మరోసారి డకౌట్‌గా వెనుదిరిగారు. నజ్ముల్ హొస్సేన్ శాంతో 31, ముష్ఫికుర్ రహీమ్ కొంత ప్రతిఘటన చూపినా మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. చివరకు బంగ్లాదేశ్ 95 పరుగులకే ఆలౌటైంది.సిరీస్ సమం

మిచెల్ స్టార్క్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా బౌలింగ్‌లో మెరిశాడు. దీంతో ఆస్ట్రేలియా రెండో రోజు తక్కువ సమయంలోనే మ్యాచ్‌ను ముగించింది. డార్విన్ విజయంతో కొత్త బంగ్లాదేశ్ ఆవిర్భవించిందనే అంచనాలకు మక్కే టెస్టు మాత్రం బ్రేక్ వేసింది. రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం కావడంతో ఇరు జట్ల మధ్య పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.





లక్ష్య సాధన కోసం నిరంతర శ్రమతో పట్టువదలకుండా ముందుకు సాగితే గమ్యాన్ని తప్పక చేరుకోవచ్చని ఎఫ్‌డీవో యశ్ చంద్ర ప్రకాష్ నిరూపించారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన, ఉద్యోగ ప్రయత్నాల్లో ఎన్నోసార్లు ఓటములు ఎదురైనా నిరాశ చెందలేదు. ఆరేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అనుకున్న లక్ష్యాన్ని సాధించి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. మూగజీవులు, వన్యప్రాణులపై ఉన్న ప్రేమ యశ్ చంద్ర ప్రకాష్‌ను అటవీశాఖ వైపు నడిపించింది. 2017 నుంచి యూపీఎస్సీకి సిద్ధమైన ఆయన ఎలాంటి కోచింగ్ సెంటర్‌కు వెళ్లలేదు. ఇంట్లోనే ఉంటూ స్వయంగా నోట్స్ రాసుకుని చదివారు. రోజుకు దాదాపు పది గంటల పాటు కఠోర సాధన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అనేకసార్లు ప్రయత్నించినా తొలినాళ్లలో ఫలితం దక్కలేదు. అయినా ఆత్మవిశ్వాసాన్ని ఏమాత్రం కోల్పోకుండా నిలబడ్డారు.

నాన్నే నా రోల్ మోడల్తన విజయంలో తండ్రి ప్రకాష్ పాత్ర ఎంతో కీలకమని యశ్ వెల్లడించారు. పెద్దగా చదువుకోకపోయినా వ్యాపారంలో విజయం సాధించిన తండ్రి జీవితమే తనకు ప్రధాన ఆదర్శమని చెప్పారు. అలాగే ఎంఎస్ ధోనీ సినిమా తనలో అమితమైన స్ఫూర్తిని నింపిందని గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల కిందట గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి వలస వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ పూర్తి చేశారు. యూపీఎస్సీకి సిద్ధమవుతున్న సమయంలో స్నేహితుడి ఇచ్చిన సలహా ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. 2023లో హర్యానా గ్రూప్-1 పరీక్ష రాసి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే మరింత పట్టుదలతో చదివి 2024 యూపీఎస్సీ ఫలితాల్లో ఐఎఫ్ఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు సాధించారు. ముస్సోరీ, గుర్తుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బర్మేర్ జిల్లాకు చెందిన వీరి కుటుంబం పాతికేళ్ల వెళ్లింది. యశ్ విద్యాభ్యాసమంతా అక్కడే సాగింది. 2017లో ఇందిరాగాంధీ జాతీయ డెహ్రాడూన్‌లలో శిక్షణ పూర్తయ్యాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూపాలపల్లిలో రేంజ్ ఆఫీసర్‌గా పనిచేసి ప్రస్తుతం అమ్రాబాద్ ఎఫ్‌డీవోగా బాధ్యతలు స్వీకరించారు.

## బుడ్డోడి దూకుడు వెనుక సీక్రెట్ ఏంటి?

జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు తొలి టీ20 పోరులోనే తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. వరుసగా మ్యాచ్‌లు జరుగుతున్న ఈ సుదీర్ఘ సిరీస్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది మాత్రం భారత్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ. మైదానంలోకి దిగిన నిమిషం నుంచే జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడిన వైభవ్, సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానాన్ని హోరెత్తించాడు.18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ!హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులను మంత్రముగ్ధులను చేసింది.కేవలం 19 బంతుల్లో 50 పరుగులు: వైభవ్ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధసెంచరీ పూర్తి చేసి, మొత్తం 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు.స్ట్రైక్ రేట్ సంచలనం: 263కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి ప్రత్యర్థి బౌలర్లకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు.!తిరగరాసిన రికార్డుల చిట్టా..అతిపిన్న వయస్కుడిగా రికార్డు: అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయస్సులోనే అర్ధసెంచరీ సాధించిన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు



నెలకొల్పాడు.వేగవంతమైన ఫిఫ్టీ: టీ20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన కొద్దిమంది దిగ్గజ ఆటగాళ్ల సరసన ఈ యువ సంచలనం చోటు దక్కించుకున్నాడు.హరారే గ్రౌండ్‌లో రికార్డు నమోదు: హరారే వేదికగా టీ20 ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కొత్త మైలురాయిని చేరుకున్నాడు.

భారత్ ఆధిపత్యం, సిరీస్ సమీకరణాలు..

గత కొన్ని టీ20 మ్యాచ్‌ల్లో హెచ్చుతగ్గులు ఎదుర్కొన్న టీమ్ ఇండియా, ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత యువ జట్టు, వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా సేన భారత బ్యాటర్ల ధాటికి చేతులెత్తేసింది. బ్యాక్-టు-బ్యాక్ మ్యాచ్‌లతో కొనసాగుతున్న ఈ సిరీస్‌లో భారత్ తమ విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.

## బంగారం ఎప్పటికీ తుప్పు ఎందుకు పట్టదు?



మానవ చరిత్రలో బంగారానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ధర ఎంత పెరిగినా షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. మన భారతీయ సాంప్రదాయంలో పసిడికి ప్రత్యేక స్థానముంది. మహిళలకు అత్యంతగా ఇష్టపడేది బంగారం. అయితే బంగారం ఎన్నేళ్లు అయినా చెక్కు చెదరకుండా ఉంటుంది. వేల సంవత్సరాల క్రితం భూమిలో దాచిన బంగారు నాణాలు, ఆభరణాలు ఈరోజు తవ్వి తీసినా నిన్న మొన్న చేసిన వాటిలాగే తళతళలాడుతూ ఉంటాయి. ఇనుము లాంటి లోహాలు కొద్దిరోజులు తేమ తగిలితేనే తుప్పు పట్టి పాడైపోతాయి. కానీ బంగారం మాత్రం వేల ఏళ్లయినా అలాగే ఉంటుంది. అసలు బంగారం ఎందుకు తుప్పు పట్టదు? దాని మెరుపు ఎప్పటికీ ఎందుకు తగ్గదు? దీని వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక "నోబెల్ మెటల్" (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్ఘువ్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు.

1. రసాయనిక నిష్క్రియాత్మకత: రసాయన శాస్త్రం () ప్రకారం, బంగారం ఒక "నోబెల్ మెటల్" (). అంటే ఇది చాలా జడత్వ స్వభావాన్ని కలిగి ఉంటుంది. వేరే ఇతర మూలకాలతో లేదా రసాయనాలతో ఇది అంత త్వరగా ప్రతిచర్య (తీమ్ఘువ్) జరపదు. ఆవర్తన పట్టిక () లో బంగారం సంకేతం ). దీని అణు సంఖ్య 79. దీని ఎలక్ట్రాన్ అమరిక చాలా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఇది తన ఎలక్ట్రాన్లను అంత సులభంగా కోల్పోదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (. ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి 'ఐరన్ ఆక్సైడ్' (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 2. ఆక్సిజన్‌తో చర్య జరపకపోవడం: ఇనుము తుప్పు పట్టడానికి ప్రధాన కారణం ఆక్సిడేషన్ (). ఇనుము గాలిలోని ఆక్సిజన్, తేమతో చర్య జరిపి 'ఐరన్ ఆక్సైడ్' (తుప్పు) గా మారుతుంది. కానీ బంగారం విషయానికి వస్తే గాలిలోని ఆక్సిజన్ లేదా నీటి అణువులు దీనిపై ఎలాంటి ప్రభావం చూపలేవు. బంగారం ఆక్సిజన్‌తో అస్సలు ప్రతిచర్య జరపదు. అందుకే దీనికి ఆక్సైడ్ పొర ఏర్పడదు. ఫలితంగా ఇది ఎప్పటికీ తుప్పు పట్టదు. 3. ఆమ్లాల ) ను సైతం తట్టుకుంటుంది: సాధారణ ఆమ్లాలు () కూడా బంగారాన్ని ఏమీ చేయలేవు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లేదా నైట్రిక్ యాసిడ్ విడివిడిగా బంగారంతో చర్య జరపలేవు. కేవలం నైట్రిక్ యాసిడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ల మిశ్రమమైన

## బంగారం, వెండి కాదు.. భవిష్యత్తులో దీనిదే హవా.. ఇన్వెస్టర్లకు రాబర్ట్ కియోసాకి బిగ్ అలర్ట్..




ప్రముఖ ఆర్థిక నిపుణుడు, రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి గ్లోబల్ ఇన్వెస్టర్ల దృష్టిని మరో కీలకమైన లోహం వైపు మళ్లించారు. ఇప్పటివరకు బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల గురించి మాట్లాడిన ఆయన.. ఈసారి రాగి భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాగి మార్కెట్ బూమ్ కాబోతుందని, చాకచక్యంగా ఆలోచించే ఇన్వెస్టర్లకు ఇది గోల్డెన్ ఆపర్చునిటీ అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఏడాది కాలంలోనే రాగి ధరలు సుమారు 50 శాతం పెరిగినప్పటికీ, అసలు పెరుగుదల ముమ్ముందే ఉందనేది కియోసాకి విశ్లేషణ.దీనికి ప్రధానంగా 3 రంగాలు కారణమవుతున్నాయిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- డేటా సెంటర్లు: ాా× టెక్నాలజీ వేగంగా విస్తరిస్తుండటంతో భారీ డేటా సెంటర్ల నిర్మాణం పెరుగుతోంది. వీటిలో విద్యుత్ ప్రసారానికి రాగి అత్యంత కీలకం.ఎలక్ట్రిక్ వాహనాలు: సాధారణ పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాలలో 3 నుంచి 4 రెట్లు ఎక్కువ రాగిని ఉపయోగిస్తారు.గ్రీన్ ఎనర్జీ -- పవర్ గ్రిడ్లు: సోలార్, విండ్, గ్లోబల్ పవర్ గ్రిడ్ల ఆధునీకరణకు రాగి వినియోగం విపరీతంగా పెరిగింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2.8 కోట్ల టన్నులుగా ఉన్న రాగి డిమాండ్.. 2040 నాటికి 4.2 కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా.సరఫరా సంక్షోభం -- కాపర్ సిజర్స్ ప్రభావంఒకవైపు డిమాండ్ విపరీతంగా పెరుగుతుంటే, మరోవైపు ప్రపంచ మార్కెట్‌లో రాగి లభ్యత క్రమంగా తగ్గిపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద రాగి ఉత్పత్తిదారు అయిన చిలీ దేశంలో గనుల ఉత్పత్తి దాదాపు 9.5శాతం పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా మైనింగ్ గనుల్లో లభించే రాగి ఖనిజ నాణ్యత తగ్గిపోయింది. ఫలితంగా గతంలో లభించినంత రాగిని వెలికితీసేందుకు ఇప్పుడు 20శాతం అదనంగా గనులను తవ్వాల్సి వస్తోంది. డిమాండ్ విపరీతంగా పెరగడం, అదే సమయంలో సరఫరా పడిపోవడాన్ని కియోసాకి కాపర్ సిజర్స్‌గా అభివర్ణించారు. ఈ కత్తెర కత్తిరింపు ధోరణి వల్ల రాగి ధరలు భవిష్యత్తులో మరింత మండే అవకాశం ఉంది.ఇన్వెస్టర్లకు కియోసాకి ఇచ్చిన కీలక సూచనలు..సాంప్రదాయ పొదుపు సరిపోదు: బ్యాంకులు, ఫిక్స్డ్ డిపాజిట్ల వంటి పాతపద్ధతి పొదుపు మార్గాలకే పరిమితమైతే ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల వల్ల నష్టపోతారని ఆయన హెచ్చరించారు.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ: "ఏ ఒక్క మైనింగ్ కంపెనీ గెలుస్తుందో ఊహించడం కంటే.. మారుతున్న ఈ గ్లోబల్ ట్రెండ్స్ వల్ల ఎలాంటి పరిస్థితుల్లోనైనా లాభపడే రంగాలు, సంస్థల పై దృష్టి పెట్టడమే ఉత్తమం" అని తన రిచ్ డాడ్

## ఆల్‌టైమ్ రికార్డ్ ధరతో పోలిస్తే వెండి రూ.2 లక్షలు తక్కువ! ఇప్పుడు కొంటే..

భారత బులియన్ మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా వెండి ధరలు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు వరుస రికార్డులు సృష్టించిన వెండి ధరలు ఇప్పుడు భారీగా క్షీణించాయి. ఈ ఏడాది జనవరిలో వీజశలో వెండి ఫ్యూచర్స్ కిలోకు సుమారు రూ.4.39 లక్షల నుంచి రూ.4.57 లక్షల వరకు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకగా, ప్రస్తుతం ధరలు రూ.2.38 లక్షల నుంచి రూ.2.41 లక్షల పరిధికి పడిపోయాయి. అంటే గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.2.16 లక్షల వరకు విలువ కోల్పోయింది.కారణాలేంటి?ఈ భారీ పతనానికి అనేక అంతర్జాతీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉండే అవకాశం, పెట్టుబడిదారుల భారీ ప్రాఫిట్ బుకింగ్, అంతర్జాతీయ మార్కెట్లలో రిస్క్-ఆఫ్




సెంటిమెంట్ వెండి ధరలను కిందకు లాగాయి. గతంలో వేగంగా పెరిగిన ధరల్లో ఊహాజనిత కొనుగోళ్లు కూడా ఈ పతనానికి కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక దృశ్యం మాత్రం పూర్తిగా ప్రతికూలంగా లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి కేవలం విలువైన లోహమే కాదు, పారిశ్రామిక అవసరాలకు కూడా కీలకమైన ముడిసరుకు. సోలార్ ప్యానెల్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు), బ్యాటరీలు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీలో వెండి వినియోగం ప్రతి ఏడాది పెరుగుతోంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్పత్తి అంత వేగంగా పెరగకపోవడంతో డిమాండ్-సరఫరా అంతరం భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.కియోసాకి ఏం చెబుతున్నారంటే..?

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, పెట్టుబడి నిపుణుడు రాబర్ట్ కియోసాకి కూడా వెండిపై ఇప్పటికీ ఆశావహంగానే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంక్షోభం వచ్చే అవకాశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయ కరెన్సీల కంటే బంగారం, వెండి, బిట్‌కాయిన్




## నార్త్.. సౌత్.. అనే గొడవ వద్దు.. రాకింగ్ స్టార్ యశ్ స్పీచ్..

హీరో యశ్ తన తాజా చిత్రం టాక్సిక్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ప్రసంగిస్తూ, దేశంలోని నార్త్-సౌత్ విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించారు. “ఇండియన్ సిస్టంలో చాలా రాష్ట్రాలు ఉన్నాయి. అందరికీ తమ భాష అంటే చాలా ప్రేమ. అయితే, ప్రస్తుతం అందరూ కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది” అని యశ్ స్పష్టం చేశారు. ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూసే వారిని, లేదా ఈ అంశంపై రాజకీయాలు చేయాలనుకునే వారిని ఎవరూ పట్టించుకోవద్దని ఆయన ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను కోరారు“మీరు కష్టపడితే, మన దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా అదే ప్రేమ దొరుకుతుంది. మన దేశంలో ఎక్కడ నుంచి ఎవరైనా వచ్చి మంచి పని చేసినా, అంతే ప్రేమ మీరు ఇస్తారు. ఆ నమ్మకం నాకు ఉంది” అని యశ్ తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ మాటలు ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి మానవత్వాన్ని, కృషిని గౌరవించాలని సూచిస్తాయి. తన సందేశానికి మరింత బలం చేకూర్చేందుకు, యశ్ ఒక చిన్న స్ఫూర్తిదాయక కథను పంచుకున్నారు. మొట్టమొదట స్టీమ్‌బోట్ ఇంజిన్‌ను ఆవిష్కరించినప్పుడు జరిగిన సంఘటనను ఆయన వివరించారు. “ఫస్ట్ టైం ఎవరో ఒక స్టీమ్‌బోట్ ఇంజిన్ ఇన్వెంట్ చేసినప్పుడు, దే వాంటెడ్ టు షో ఇట్ టు ది హోల్ వరల్డ్ అంట. అప్పుడు అక్కడ ఉన్న సిటీలో ఎవ్రీబడీ వెంట్ టు విట్నెస్ ఇట్. కానీ విట్నెస్ చేసే వెళ్లే మనిషి అందరూ ఏం చెప్పారంట, అరే ఇది ఎలా జరుగుతుంది రా. ఇది ఎలా జరగొచ్చు. ఏదో స్టీమ్ అంట. ఆ స్టీమ్ తో బోట్ ముందు పోతుంది అని. థిస్ విల్ నెవర్ హ్యాపెన్ అని మాట్లాడుతూ, దే వర్ స్పీకింగ్ అబౌట్ ఇట్” అని యశ్ వివరించారు.ప్రజలు స్టీమ్‌బోట్‌ను అనుమానించినా, అది మొదలైందని, ముందుకు కదిలిందని ఆయన గుర్తు చేశారు. “స్టార్ట్ అవ్వలేదురా, స్టార్ట్ అయ్యే ఛాన్సే లేదు అన్నవారు, అది స్టార్ట్ అయ్యాక నోరు మూయలేదు. మూవ్ అవ్వదు అన్నవారు, అది కదిలాక కూడా తమ మాట మార్చుకోలేదు. అది ఆగిపోదు, ఎక్కడో క్రాష్ అవుతుంది, మునిగిపోతుంది అన్నారు” అని యశ్ చెప్పగా, ప్రేక్షకులు ఆలోచనలో పడ్డారు. “సో, వాట్ ఐ యామ్ ట్రైయింగ్ టు టెల్ ఈజ్, లైఫ్‌లో, ఇన్ లైఫ్ మీరేం చేసేకి వెళ్లినా, ఇలాగే మాట్లాడేవాడు మాట్లాడుతూనే ఉంటారు. డోంట్ లిజన్ టు ఎనీబడీ. కీప్ గోయింగ్. సక్సెస్ విల్ బీ యువర్స్. విత్ మై ఎక్స్పీరియన్స్, ఐ హావ్ రియలైజ్డ్ దట్. సో, ఐ వుడ్ లవ్ టు షేర్ దట్ విత్ యు” అని యశ్ తన వ్యక్తిగత అనుభవాన్ని జోడించి యువతకు సందేశమిచ్చారు. జీవితంలో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలను పట్టించుకోకుండా, తమ లక్ష్యం వైపు దృఢంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందేశం సినీ రంగంలో, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు స్ఫూర్తినిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగింది.

## జిమ్ చేయను.. కానీ రోజూ ఆ ఒక్క పని మాత్రం చేస్తా

తెలుగు చిత్ర పరిశ్రమలో న్యాచురల్ స్టార్ గా పేరు సంపాదించుకున్నారు హీరో నాని. వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. ప్రస్తుతం ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తున్నారు. కొన్నినెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే.. నాని జిమ్ అసలు జిమ్ చేయరు. ఎప్పుడూ తన జిమ్ వీడియోస్, ఫిట్నెస్ వీడియోస్ సైతం షేర్ చేయరు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని తన ఈ లుక్ వెనుక ఉన్న రహస్యాలను, తన వ్యక్తిగత ఫిట్‌నెస్ మంత్రాలను వెల్లడించారు. తాను జిమ్‌కు వెళ్లకపోయినా, ఎప్పుడూ ఫిట్‌గా, ఆరోగ్యంగా ఎలా ఉండగలరో ఆయన వివరించారు. కొత్త సినిమా హాయ్ నాన్నలో యవ్వనంగా కనిపించడం గురించి అడిగినప్పుడు, నాని దీనికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. “కొద్దిగా బరువు తగ్గాను. దసరా తర్వాత గడ్డం తీసి, హెయిర్ స్టైల్ మార్చడం వల్ల లుక్ మారింది. కొంచెం హెయిర్ గ్రూమ్డ్ గా ఉంది. చిన్న స్టబుల్ (గడ్డం) ఉండటం వల్ల కూడా నీట్‌గా కనిపిస్తుంది. అలాగే, నా కాస్ట్యూమ్స్, ముంబైకి చెందిన ఓ ఆపరేటెడ్ కంపెనీ డిజైన్ చేయడం వల్ల ఒక క్లాస్ ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా, సినిమాటోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ ఒక మెజీషియన్ లాంటివారు. ఆయన బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ వల్ల నాకు ఒక మంచి లుక్ వచ్చింది. ఇవన్నీ కలిపి నాకు ఈ యంగ్ లుక్ రావడానికి దోహదపడ్డాయి” అని నాని స్పష్టం చేశారు.శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, తాను జిమ్‌లో అధిక వ్యాయామాలు, స్ట్రెంత్ ట్రైనింగ్ లేదా వెయిట్ లిఫ్టింగ్ చేయనని నాని తెలిపారు. “నేను కేవలం కార్డియో మాత్రమే చేస్తాను. నేను ఎప్పుడూ స్థిరమైన బరువును కలిగి ఉంటాను. దీనికి ప్రధాన కారణం నేను నిరంతరం పని చేయడమే” అని నాని అన్నారు. “పని చేయడమే అత్యంత ముఖ్యమైన విషయం. మనం ఇంట్లోనే కూర్చుంటే సహజంగానే బరువు పెరుగుతాం. పనిలో నిమగ్నమైతే మనం ఫిట్‌గా ఉండగలం” అని ఆయన వివరించారు.ఆహారపు అలవాట్ల విషయానికి వస్తే, నాని చాలా విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తారు. “నేను ప్రతిదీ, ఏదైనా తింటాను” అని ఆయన చెప్పారు. ఆహార నిపుణుడిగా తాను చెప్పలేనప్పటికీ, తన పరిశీలన ప్రకారం, బరువు తగ్గడానికి డైట్లు పాటించేవారు, కొన్ని ఆహారాలు మానేసినవారు దీర్ఘకాలంలో తిరిగి బరువు పెరుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. “శరీరాన్ని టార్చర్ చేయకూడదు. మానేసి సలాడ్‌లకు మారితే శరీరం దానికి సిద్ధంగా ఉండదని, ఒత్తిడికి గురవుతుందని నాని హెచ్చరించారు. “ఇది నా అవగాహన” అని చెబుతూ, ఇప్పుడు మళ్లీ అందరూ తమ మూలాలకు తిరిగి వస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు డైట్ల పేరుతో అనేక పద్ధతులు ప్రచారంలో ఉన్నాయని, కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచివి కావని అన్నారు. “మీరు ఏదైనా తినండి, కానీ నియంత్రణ, క్రమశిక్షణ కలిగి ఉండండి. అదే జీవితంలో ముఖ్యమైనది” అని నాని తన ఫిట్‌నెస్ గురించి చెప్పుకొచ్చారు.





## నన్ను పెళ్లి చేసుకోవాలంటే ఒక్క మెసేజ్ చేయండి.

.హీరోయిన్ రేఖ వేదవ్యాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆనందం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. అప్పట్లో తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. అయితే చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, వివాహ బంధాలపై ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఇప్పటికీ సింగిల్‌గానే ఉన్నానని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌లాగే తాను కూడా సింగిల్‌గా మిగిలిపోతానేమోనని రేఖ సరదాగా అన్నారు. తన సింగిల్ స్టేటస్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎందుకంటే ఎవరో ఒకరు ఉంటారులే అని అందరూ అనుకుంటారని చెప్పుకొచ్చారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి ఎలా ఉండాలనే ప్రశ్నకు రేఖ ఆసక్తికర సమాధానమిచ్చారు. పెద్ద ప్లానింగ్ ఏమీ లేదు. వంద పాయింట్ల లిస్టు అనేది యవ్వనంలో ఉండేది. ఇప్పుడు అంతా లేదు, అని ఆమె చెప్పారు. పర్ఫెక్ట్ హ్యూమన్ బీయింగ్ ఎవరూ కాదని, తానూ కాదని అన్నారు. కేవలం మంచి మనసున్న వ్యక్తి అయి, తనను ప్రేమించేవాడైతే చాలని రేఖ స్పష్టం చేశారు. భాగస్వామి ఎత్తు, రంగు వంటివి ముఖ్యం కాదని, హృదయం గొప్పదని, అదే శాశ్వతమని అన్నారు.మెసేజ్ చేయవచ్చని రేఖ ఆహ్వానించారు. అయితే, టైం పాస్ కోసం కాకుండా, సీరియస్‌గా పెళ్లి చేసుకోవాలనుకునేవారు మాత్రమే మెసేజ్ చేయాలని ఆమె షరతు విధించారు. లవ్, క్రష్, ఇన్ఫాట్యుయేషన్, ఆబ్సెషన్ మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ, క్రష్ అంటే ఒక హీరోపై లేదా కాలేజీలో ఒకరిపై ఇష్టం

## ఆ ఒక్క హీరోతో 12 సినిమాలు చేస్తే పది హిట్ అయ్యాయి.



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు సినిమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వెంకయ్యనాయుడు వంటి ప్రముఖులు కూడా ఆయన సినిమాలు “స్వర్గాన్ని నేలమీదకు దించినట్టు” ఉంటాయని ప్రశంసించారు. ఒక హీరోయిన్‌ను ఇంత అందంగా మరే దర్శకుడు చూపించలేదని, హీరోయిన్ ఎంట్రీ షాట్‌లు పూల మధ్యలో చూపించడం తన ప్రత్యేకత అని వ్యాఖ్యాత అన్నారు. తన కెరీర్ తొలినాళ్లలో “జ్యోతి”, “ఆమె కథ”, “అమరదీపం” వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో విజయం సాధించారు రాఘవేంద్రరావు. ఈ చిత్రాల తర్వాత ఇలాంటి అవకాశాలు చాలా వచ్చినా, కేవలం అలాంటి చిత్రాలకే పరిమితం కాకుండా సరైన సమయం కోసం వేచి చూశానని, అది “అడవిరాముడు” చిత్రానికి దారితీసిందని ఆయన వివరించారు.ఎన్టీఆర్ కథానాయకుడిగా రూపొందించిన “అడవిరాముడు” కేవలం 38 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుని, అప్పట్లో నాలుగు కోట్ల రూపాయల వసూళ్లతో, నేటి ఐదు వేల కోట్ల రూపాయలకు సమానమైన విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ చిత్రం కోసం ఎన్టీఆర్‌ను ఏనుగుపై చూపించే ఆలోచన, కథను అడవి నేపథ్యానికి మలచడం వంటి ఎన్నో



## అబ్బబ్బా.. క్రేజీ జోడి భయ్యా.. ప్రభాస్ సరసన ఆ స్టార్ హీరోయిన్..?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ డ్రామా ‘స్పిరిట్’ (రాజూఅతీత్). కాంబినేషన్ ప్రకటన నుంచే ఈ సినిమాపై సినీ ప్రియుల్లోనూ, అభిమానుల్లోనూ అపారమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఒక పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా ‘యానిమల్’ ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన ‘మల్లీశ్వరి’, నందమూరి బాలకృష్ణ సరసన ‘అల్లరి పిడుగు’ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.

ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయికగా ‘యానిమల్’ ఫేమ్ త్రిప్తి దిమ్రి నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. అయితే కత్రినా కైఫ్‌ను సెకండ్ హీరోయిన్‌గా కాకుండా, కథలో అత్యంత ప్రాధాన్యత ఉన్న, కథను మలుపు తిప్పే ఒక విశిష్టమైన పాత్ర కోసం సంప్రదించినట్లు టాక్. ఒకవేళ ఇది నిజమైతే, వెండితెరపై ప్రభాస్ – కత్రినా కాంబినేషన్ అభిమానులకు అసలైన విజువల్ ఫీస్ట్‌గా మారనుంది. కత్రినా కైఫ్‌కు తెలుగు పరిశ్రమతో పాత అనుబంధమే ఉంది. గతంలో ఆమె విక్టరీ వెంకటేష్ సరసన ‘మల్లీశ్వరి’, నందమూరి బాలకృష్ణ సరసన ‘అల్లరి పిడుగు’ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు.ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితమైన కత్రినా, చాలా కాలం తర్వాత మళ్లీ ఒక భారీ సౌత్ ఇండియన్ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతుండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ, ‘స్పిరిట్’ షూటింగ్ దాదాపు 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. ఇందులో ప్రభాస్ ఐపీఎస్ (ఖాకీ) ఆఫీసర్‌గా, మునుపెన్నడూ చూడని అత్యంత పవర్ ఫుల్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. టి-సిరీస్ , భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా అత్యున్నత

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com